జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 99 | హైదరాబాద్, జనవరి 30ఆదివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# రాజకీయ పోరాటంలో గెలిచేనా..?



## మోదీకి ప్రత్యామ్నాయం అయ్యేనా..?

## యోగికి కలిసొచ్చేవి..వికటించేవి.. ఇవే.. !

ఢిల్లీ: ప్రస్తుతం జరుగుతున్న అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అందరి దృష్టీ కేంద్రీకృతమైంది ఉత్తర ప్రదేశ్ పైనే. దానికి అనేకానేక కారణాలు కనిపిస్తున్నాయి. అందులో ప్రధానమైనది జాతీయ స్థాయిలో నరేంద్ర మోదీ తర్వాత బీజేపీ కి ముఖ్యమైన ఫేస్‌గాను, చరిష్మా కలిగిన నేతగాను భావిస్తున్న యోగి ఆదిత్యనాథ్ రెండోదఫా యుపీ సీఎం సీటును కైవసం చేసుకుంటారా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. నరేంద్ర మోదీ ప్రస్తుతం రెండో దఫా ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారు. ఇప్పటికిప్పుడు లోక్‌సభకు ఎన్నికలు జరిగితే మోదీ చరిష్మానే బీజేపీని మూడోసారి కూడా పూర్తి మెజారిటీ దిశగా నడిపిస్తుందని ఇటీవల ఓ సర్వేలో వెల్లడైంది. అయితే.. బీజేపీ విధానాలను పరిశీలిస్తే ఎవరైనా, ఏ పదవినైనా రెండు దఫాలే చేపట్టాలనే నిబంధన వుంది. ఆ నిబంధన నుంచి మోదీని మినహాయించకపోతే.. మరోసారి బీజేపీ మెజారిటీ సాధించినా ఆయన ప్రధాన మంత్రి కాలేరు. ఈ లెక్కన ప్రధాన మంత్రి అభ్యర్థి ఎవరు అంటే.. యుపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు ప్రమోషన్ లభిస్తుందని, ఆయనకైతే సంఘ్ పరివార్ పెద్దల ఆశీస్సులు పుష్కలంగా వున్నాయని జాతీయ స్థాయి రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2017 యుపీ అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుడానే బీజేపీ ఘన విజయం సాధించింది. 403 మంది సభ్యులున్న యుపీ అసెంబ్లీకి బీజేపీ తరపున ఏకంగా 325 మంది ఎమ్మెల్యేలు గెలుపొందారు. 2014, 2019 లోక్ సభ ఎన్నికల్లోను, 2017 అసెంబ్లీ ఎన్నికల్లోను యుపీలో బీజేపీ ఘన విజయం సాధించింది అంటే దానికి కారణం నరేంద్ర మోదీకి ఆ రాష్ట్రంలో వ్యక్తమైన ప్రజాదరణే. ఆయన చరిష్మా యుపీలో బాగా పని చేసింది. అయితే గత అయిదేళ్ళ కాలంలో పరిస్థితి మారింది. 2017 ఎన్నికల నాటికి గోరఖ్‌పూర్ ఎంపీగా వున్న యోగి ఆదిత్యనాథ్‌ను సంఘ్ పరివార్ దూరదృష్టితోనే యుపీ ముఖ్యమంత్రిని చేసింది. సంఘ్ పెద్దలు అనుకున్నట్లుగానే యోగి గత అయిదేళ్ళలో తనదైన చరిష్మాను డెవలప్ చేసుకున్నారు. ప్రస్తుతం యుపీ బీజేపీకి ఆయన ప్లస్ పాయింట్.. అదే సమయంలో మైనస్ పాయింటూను. ఎందుకంటే గత అయిదేళ్ళలో హిందుత్వ పట్ల ఎంత సానుకూలత వ్యక్తమైందో ఆ స్థాయిలో కాకపోయినా ఎంతో కొంత వ్యతిరేకత కూడా వ్యక్తమైంది. ఆ వ్యతిరేకతకు కారణం యోగి ఆదిత్యనాథే అంటుంటారు. ప్రస్తుతం ప్రీపోల్ సర్వేలు, ఒపీనియన్ పోల్స్‌లో దాదాపు 80 శాతం యోగి ఆదిత్యనాథ్ పరిపాలనకు యుపీ ప్రజల నుంచి సానుకూలతే వ్యక్తమవుతోందని, మరోసారి బీజేపీ విజయం సాధించే అవకాశాలున్నాయని తేలింది. తన చరిష్మా ఆధారంగా జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికల్లో యోగి విజయం సాధించి.. జాతీయ స్థాయికి తన మార్గాన్ని సుగమం చేసుకుంటారో లేదో తేల్చే ఎన్నికలు కాబట్టి ఓ రకంగా చెప్పాలంటే ఆయన ప్రస్తుతం యుపీలో ఆయన అగ్నిపరీక్షను ఎదుర్కొంటున్నారనే చెప్పాలి. అయితే ఆయనకు కలిసొచ్చే అంశాలేంటి ? ప్రతికూల అంశాలేంటి..? ఇదిప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతం ఎలా వున్నా.. 2017లో యుపీ సీఎంగా (మిగతా 2లో..)

# ఓఆర్ఆర్ పరిధిలో ఇక నీటి కష్టాలుండవు..

## మహేశ్వరంలో రూ.200 కోట్ల పనులకు కేటీఆర్ శంకుస్థాపన

హైదరాబాద్: హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఇక నీటి కష్టాలు ఉండవని మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) పేర్కొన్నారు. నగరంలో తాగునీటి కష్టాలు తీర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని కేటీఆర్ అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని జీహెచ్ఎంసీ బయట ఉన్న కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు తాగునీటిని అందించేందుకు రూ.1,200 కోట్లతో జలమండలి చేపట్టిన ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్-2లో భాగంగా మహేశ్వరం నియోజక వర్గంలో సుమారు రూ.200 కోట్లతో చేపడుతున్న పనులను మున్సిపల్ శాఖమంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రారంభించారు. శనివారం తుక్కుగూడ, జల్పల్లి, మీర్పేట్, బడంగ్పేట్లో వివిధ అభివృద్ధి పనులను, జలమండలి చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కృష్ణా, గోదావరి నీటిని నగరానికి తెచ్చి మహిళల నీటి కష్టాలను కేసీఆర్ ప్రభుత్వం దూరం చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం ఓఆర్ఆర్ వరకు విస్తరించినందున ఈ ప్రాంతంలో కూడా తాగునీటి సమస్యలు తీర్చేందుకు సుమారు






రూ.700 కోట్లతో ఓఆర్ఆర్ ఫేజ్ - 1 పూర్తి చేశామని, ఇప్పుడు మరో రూ.1,200 కోట్లతో ఓఆర్ఆర్ ఫేజ్ -2 పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఒక్క మహేశ్వరం నియోజకవర్గానికే సుమారు రూ.200 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. గతంలో కోటి రూపాయల నిధులు విడుదల అయితే గొప్ప విషయంగా ఉండేదని, (మిగతా 2లో..)

# ఫిబ్రవరి 1వ తేదీ నుంచి విద్యాసంస్థలు రీ-ఓపెన్..



హైదరాబాద్ : తెలంగాణలో ఫిబ్రవరి 1 నుంచి అన్ని విద్యాసంస్థలు తెరుచుకోనున్నాయి. కరోనా ప్రభావంతో మూతపడిన పాఠశాలలను పున:ప్రారంభిస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు. ఈ మేరకు విద్యాశాఖలోని అని విభాగాలకు ఆదేశాలను జారీ చేశారు. కరోనా నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ విద్యాలయాలు తెరవాలని స్కూల్, హైయర్ ఎడ్యుకేషన్ విభాగాలకు ఆదేశాలు ఇచ్చారు.కరోనా కారణంగా మూతపడ్డ విద్యాసంస్థలు మంగళవారం నుంచి తెరుచుకోనున్నాయి. సంక్రాంతికి ఇచ్చిన సెలవులను కొత్త వేరియంట్ ఒమిక్రాన్ వ్యాప్తితో ఈనెల 30 వరకు పొడిగించారు. రేపటితో సెలవులు ముగుస్తుండటంతో ఫిబ్రవరి 1నుంచి స్కూళ్లు, కాలేజీలు పునఃప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇతర రాష్ట్రాల్లో పాఠశాలలు తెరవడం, అక్కడ విద్యార్థులపై కరోనా ప్రభావం అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రంలో కరోనా పాజిటివిటీ రేటు తక్కువగా ఉందన్న వైద్యఆరోగ్య శాఖ సూచనలతో పాఠశాలలు రీ ఓపెనింగ్ సరైన సమయంగా విద్యాశాఖ భావించింది. విద్యా సంస్థల్లో 15 నుంచి 18 ఏళ్ల వారికి వ్యాక్సినేషన్ వేగవంతం చేయాలని వైద్యశాఖకు సూచించింది. (మిగతా 2లో..)

# నేటి మధ్యాహ్నం టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం..



హైదరాబాద్: పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని టీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. ఇందులో భాగంగానే పార్టీ ఎంపీలకు కీలక సూచనలు, దిశానిర్దేశం చేయనున్నారు. పార్లమెంట్ సమావేశాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో నేటి మధ్యాహ్నం 1 గంటలకు ప్రగతి భవన్‌లో టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం కానున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరుగనున్న ఈ సమావేశంలో లోక్ సభ, రాజ్య సభల్లో టీఆర్ఎస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహం ఖరారు చేయనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన పలు అంశాలు, కేంద్రం నుంచి సాధించాల్సిన పెండింగ్ సమస్యలపై ఎంపీలకు నివేదికలు అందజేస్తారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర హక్కులను సాధించుకునేందుకు ఉభయ సభల్లో టీఆర్ఎస్ పార్టీ ఎంపీలు, కేంద్రంపై అనుసరించాల్సిన పోరాట పంథాపై సీఎం కేసీఆర్ ఎంపీలకు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తారు.

# ఢిల్లీలో బీటింగ్ రిట్రీట్ వేడుకలు



ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో బీటింగ్ రిట్రీట్ వేడుకలు జరుగుతున్నాయి. ఈనెల 23న ప్రారంభమైన రిపబ్లిక్ డే వేడుకలు ప్రారంభమయ్యాయి. బీటింగ్ రిట్రీట్ తో ఈ వేడుకలు ముగియనున్నాయి. ఈ వేడుకలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. బీటింగ్ రిట్రీట్ లో ప్రముఖులు పాల్గొననున్నారు. బీటింగ్ రిట్రీట్ వేడుక విజయ్ చౌక్‌లో, రిపబ్లిక్ డే సెలబ్రేషన్ 2022లో భాగంగా నిర్వహించబడుతుంది. ఈ వేడుకల్లో రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ప్రధాని నరేంద్ర మోడీ, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. రాష్ట్రపతి భవన్, నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్, పార్లమెంట్ హౌస్‌లలో బీటింగ్ రిట్రీట్ వేడుక కోసం ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు.ఈ వేడుక దృష్ట్యా ఈరోజు మధ్యాహ్నం 2గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు విజయ్ చౌక్ సాధారణ ట్రాఫిక్ కోసం మూసివేశారు.

# మోదీ ప్రభుత్వం దేశ ద్రోహానికి పాల్పడింది

## రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దేశ ద్రోహానికి పాల్పడిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శనివారం ఆరోపించారు. భారత్-ఇజ్రాయెల్ మధ్య 2017లో కుదిరిన ఒప్పందంలో 'పెగాసస్' స్పైవేర్ ఓ భాగమని 'న్యూయార్క్ టైమ్స్'లో ప్రచురితమైన ఓ వ్యాసం వెల్లడించిన నేపథ్యంలో ఆయన ఓ ట్వీట్‌లో ఈ ఆరోపణ చేశారు. "ప్రజలు, ప్రభుత్వ నేతలపై గూఢచర్యం చేయడానికి మోదీ ప్రభుత్వం పెగాసస్‌ను కొనుగోలు చేసింది. ఫోన్లను ట్యాప్ చేయడం ద్వారా అధికార పార్టీని, ప్రతిపక్షాన్ని, కోర్టును వారు లక్ష్యంగా చేసుకున్నారు. ఇది దేశద్రోహం. మోదీ ప్రభుత్వం దేశద్రోహానికి పాల్పడింది" అని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఇచ్చిన ట్వీట్‌లో, మోదీ ప్రభుత్వం భారత దేశానికి శత్రువుగా ఎందుకు వ్యవహరించింది? యుద్ధంలో ఉపయోగించే ఆయుధాన్ని భారతీయులపై ఎందుకు ఉపయోగించింది? అని ప్రశ్నించారు. పెగాసస్‌ను ఉపయోగించి చట్టవిరుద్ధంగా నిఘా పెట్టడం దేశద్రోహమని ఆరోపించారు. ఎవరూ చట్టానికి అతీతులు కాదన్నారు. తాము న్యాయం జరిగేలా చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి షమా మహమ్మద్ స్పందిస్తూ, రాహుల్ గాంధీతోపాటు భారతీయులపై నిఘా పెట్టడానికి బీజేపీ ప్రభుత్వం మిలిటరీ గ్రేడ్ స్పైవేర్‌ను ఉపయోగించిందనడానికి ఇది ఎదురులేని రుజువు అని తెలిపారు. దీనికి జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలన్నారు.



స్నేహా హౌసింగ్‌పై సమావేశం
(Get Together)
SNEHA HOUSING
సొంత ఇంటి కలను నిజం చేసే లక్ష్యం దిశగా
స్నేహా హౌసింగ్
స్థలం: స్నేహా ఆఫీస్ వైజాగ్
తేది: 31-01-2022
సమయం: సాయంత్రం 4.30 గంటలకు
ముఖ్య అతిథులు
డాక్టర్. కె. శివభాగ్యారావు, IRS-vrs
చైర్మన్ ఆఫ్ అంబేడ్కర్ టీవీ ఛానల్
A.పున్నారావు,CEO
స్నేహా గ్రూప్
G.మనోరంజన్,CEO
స్నేహా హౌసింగ్

## ఫిబ్రవరి 1వ తేదీ నుంచి విద్యాసంస్థలు రీ-ఓపెన్..

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కాలేజీల్లో టీవీ, ఆన్?లైన్ తరగతులు జరుగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10 తరగతులకు మాత్రమే టీ శాట్, దూరదర్శన్, వాట్సప్ తో ఆన్ లైన్ బోధన జరిగింది. ప్రత్యక్ష బోధనకు ప్రత్యామ్నాయం కాదని తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల వాదనతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు ఇప్పటికే ఇంటర్, పదో తరగతి పరీక్షల ఫీజు గడువును ప్రభుత్వం పొడిగించింది. వాటి వార్షిక పరీక్షల షెడ్యూల్ ను కూడా వెల్లడించాల్సి ఉంది. దీనికి ప్రతిపాదనలను సిద్ధం చేసి స్కూల్స్ రీఓపెనింగ్ తర్వాత ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సెలవులు కొనసాగితే సిలబస్ పూర్తి చేయడం కష్టతరం అవుతుందని..దాని ప్రభావం వార్షిక పరీక్షలపై పడుతుందని పలు సంఘాలు ఇప్పటికే ప్రభుత్వం దృష్టికితీసుకొచ్చాయి. తాజాగా విద్యాసంవత్సరాన్ని పొడిగించాలన్న విజ్ఞప్తిపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ లో జరగాల్సిన పరీక్షలను మే నెలలో నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. మే 30 వంకు విద్యాసంవత్సరాన్ని పొడిగిస్తారని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే.. విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలను ఫిబ్రవరి 1వ తేది నుంచి తిరిగి పునః ప్రారంభించడంపై టీఎస్టీసీఈఏ హర్షం వ్యక్తం చేసింది. ఈ నేపధ్యంలో సీఎం కేసీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వైద్యశాఖ మంత్రి హరీష్ రావు, ఇతర ఉన్నతాధికారులకు తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు, తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు కృతజ్ఞతలు తెలిపాయి. అలాగే విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ ఏడాది విద్యా సంవత్సరాన్ని పొడిగించాలంటూ టీఎస్టీసీఈఏ కోరింది.

## సంగారెడ్డి జిల్లాలో రియల్టర్ దారుణ హత్య




సంగారెడ్డి: జిల్లాలోని రాయికోడ్ వీ ఎస్ వరిధిలో రియల్టర్ దారుణ హత్యకు గురయ్యాడు. రియల్టర్ కడవత్ రాజుని చంపి తల, మొండెంను దుండగులు వేర్వేరుగా పడేశారు. రాయికోడ్ మండలంలోని కుకునూర్ దగ్గర మృతుడి తల, న్యాకల్ మండలం రాఘుపూర్ దగ్గర మొండెంను పోలీసులు గుర్తించారు. ఈ ఘటనతో సంబంధమున్నదని భావిస్తున్న ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ హత్యకు భూవివాదమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ నెల 24న బీడీఎల్ భానూర్ పీఎస్‌లో రాజు మిస్సింగ్ కేసు నమోదయింది. మృతి చెందిన వ్యక్తిన రామచంద్రపురం మండలం వెల్లిమలతండా వాసిగా గుర్తించారు. ఈ హత్య స్థానికంగా సంచలనం సృష్టించింది.

## గిరిజనులు వ్యాపారవేత్తలుగా ఎదగాలి: పి వి రమణ




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) : గిరిజనులు వ్యాపారవేత్తలు గా ఎదగాలి అనే ఉద్దేశంతో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం సభ్యులు నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (NSIC) జనరల్ మేనేజర్ ప్రభు రాజుని సంప్రదించగా ,ఆయన సానుకూలంగా స్పందించి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం తరఫున 60 మంది గిరిజనులకు ఎంట్రప్రెన్యూర్ ఓరియంటెడ్ ప్రోగ్రాం లో శిక్షణ ఇచ్చి శుక్రవారం రోజున ముఖ్య అతిథి మెట్రో జనరల్ మేనేజర్ ఏడుకొండలు చేతులు మీదుగా శిక్షణ పూర్తి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు P.V. రమణ మాట్లాడుతూ గిరిజనులు వ్యాపారంలో మెళకువలు నేర్చుకుని వ్యాపారవేత్తలుగా ఆర్థికంగా బలపడాలి అని, సమాజంలో మనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. NSIC జనరల్ మేనేజర్ ప్రభు రాజు మాట్లాడుతూ వ్యాపారవేత్తలుగా ఎదగాలనుకునే వారికి తమ పూర్తి సహాయ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు పి వి రమణ , జాతీయ ప్రధాన కార్యదర్శి హరి రామ్ , జాతీయ కోశాధికారి యామిని కుమార్ , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమన్నారాయణ , హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సతీష్ రాథోడ్ , ప్రధాన కార్యదర్శి నర్సింగ్ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా బోనకల్ ఆర్ ఓ బి, పట్టించుకోని అధికారులు



బోనకల్, జనవరి 29 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండల కేంద్రంలో గల ఆరోఓ బి బ్రిడ్జి గుంతలు ఏర్పడి ఇనుప చువ్వలు బయటపడి వాహనదారులకు ఇబ్బందికరంగా ఉండి ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఆర్ ఓ బి బ్రిడ్జి గుంతలు గుంతలు గా ఏర్పడి ఇనుప చువ్వలు బయటపడి రాత్రిపూట వాహనదారులకు ఇబ్బందికరంగా ఉండటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ఆర్ ఓ బి అధికారులు చూసీచూడనట్లుగా, తమకేమీ పట్టనట్లుగా చూసుకుం టు వెళ్ళిపోతున్నారు. ఆర్ ఓ బి పై వీధిలైట్లు లేనప్పటికీ గుంతలు గా ఏర్పడిన రోడ్డును అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు తెలియజేశారు. అందువలన గుంతల గా ఏర్పడిన ఆర్ ఓ బి పై ప్రమాదాలు ఏమైనా జరిగినచో అధికారులు బాధ్యత వహించవలసి ఉంటుందని తెలియజేశారు. కావున అధికారులు స్పందించి ఆర్ ఓ బి పై వీధిలైట్లు అమర్చే విధంగా తమ పై అధికారులకు తెలియజేయాలని, వెంటనే గుంతలు గా ఏర్పడిన రోడ్డు మరమ్మతులు చేయాలని, ప్రమాదాలు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, కోరారు.

## నవోదయం కోచింగ్ సెంటర్ ముందు తల్లిదండ్రులతో నిరసన




మంచిర్యాల టౌన్, జనవరి 29 ,ప్రజా పాలన : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నవోదయ కోచింగ్ సెంటర్ నిర్వాహకుల తీరుపై నిరసనగా తల్లిదండ్రులతో శనివారం రోజున ఆందోళ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమైక్య జిల్లా అధ్యక్షులు అరిగల మహేష్ మాట్లాడుతూ నవోదయ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు విద్యార్థులను నవోదయ కోచింగ్ పేరుతో అడ్మిషన్లు చేసుకొని విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా ఇంటి పనులు చేయిస్తున్నారని తల్లిదండ్రుల వినతి మేరకు నవోదయ కోచింగ్ సెంటర్ వారిని సంప్రదించగా ఇక్కడ కోచింగ్ ఇవ్వడం లేదని ట్యూషన్ మాత్రమే చెబుతామని దాట వేస్తున్నారని కోచింగ్ పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కోచింగ్ సెంటర్ పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపామన్నారు ఈ కార్యక్రమంలో లో రాజ్ కుమార్, అంబాల సంపత్, శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## ఫిబ్రవరి 4న బీరుపూర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర టెండర్లు

బీరుపూర్, జనవరి 29 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కేంద్రంలో గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర టెండర్లును ఫిబ్రవరి 4న నిర్వహిస్తున్నట్లు ఈవో కాంతారెడ్డి దేవస్థానం ఛైర్మన్ నెరెళ్ల సుమన్ తెలిపారు.

## వాహనదారులకు మాస్క్ హెల్మెట్ పై అవగాహన కల్పించిన ఎస్ ఐ తేజావత్ కవిత



బోనకల్, జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ప్రధాన రహదారిపై వాహనదారులకు బోనకల్ ఎస్ఐ తేజావత్ కవిత హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ఎస్సై తమ సిబ్బందితో కలసి శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. అనంతరం వైరా జగ్గయ్యపేట వైపు నుంచి వస్తున్న వాహనాలను ఆపి హెల్మెట్ పెట్టుకోకుండా వహనాలు నడపవద్దని వాహనదారులకు తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని, మాస్క్ లేకుండా రోడ్డు మీద తిరిగితే రూ. 1000 జరిమానా విధించబడునని, ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని ఎస్సై కోరారు. ఈ నిబంధనను అతిక్రమించిన వారి పై కఠిన చర్యలు తీసుకోబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ దొండపాటి వెంకటనారాయణ, పోలీస్ కానిస్టేబుల్స్ ఖాసిం అలీ,వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

## సీ పీ.యస్. విధానంను రద్దు చేయాలి

### రాష్ట్ర అధ్యక్షులు దాముక కనులాకర్



జన్నారం రూరల్, జనవరి29, ప్రజాపాలన: రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులకు అమలుపరుస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) విధానంను రద్దుచేసి తిరిగి '1982 ఆంధ్రప్రదేశ్ పెన్షన్ రూల్స్" ప్రకారం పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు. దాముక కమలాకర్, చీటి భూడతిరావులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో సీ.పీ.యస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సీ.పీ.యస్. విధానంలో అద్యోగికి, సర్వీసు పెన్షన్, డ్రాట్యుటీ, కుటుంబ పెన్షన్, డమ్యుటేషన్ సౌకర్యం మరియు ప్రతీ పిఆర్సి లో ఫిట్మెంట్. డి ఏ పెరుగుదల ఉండవని దీని వలన ఉద్యోగులు పూర్తి హక్కులను కోల్పోతున్నారని తెలిపారు.ఇటీవల సీపీఎస్ ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్ ఇస్తున్నానని ప్రభుత్వం ప్రకటించినప్పటికినీ ఉద్యోగులు దాచుకున్న సొమ్మును తిరిగి ప్రభుత్వానికి సరెండర్ చేస్తేనే ఫ్యామిలి పెన్షన్ ఇవ్వడం తప్పు అని ప్రశ్నించారు. ఎలాంటి షరతులు లేని, పాత పెన్షన్ లోని ఉద్యోగులకు ఇస్తున్నటువంటి ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం పాతపెన్షన్ 2003-విధానంను అమలు చేయాలని ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చీటి భూపతిరావు, సింగం మహేష్, పొన్నాల గంగా రెడ్డి, యం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 29 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఆసిఫాబాద్ మండలంలోని చిర్రకుంట గ్రామంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సహాయ కార్యదర్శి, జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు, ఎంపీపీ అడిగేలా మల్లికార్జున్, డి,ఆర్,డిఎ, పి డి, సురేందర్ తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మరియు మహిళా సంఘం సభ్యులకు లాభం చేకూరే విధంగాకందుల కొనుగోలు ఉండాలని,ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో ఛైర్మన్ అలీ బిన్ అహ్మద్, నాయకులు రాము గౌడ్, డిఆర్డిఏ సిబ్బంది ఏ పీ ఎం శ్రీనివాస్, రాజ్ కుమార్, అన్నాజీ, శంకరయ్య, సర్పంచ్, ఎంపిటీసీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్ పరిధిలో ఇక నీటి కష్టాలుండవు..

(మొదటి పేజీ తరువాయి)

కానీ, ఇప్పుడు ఒక్క రోజే మహేశ్వరం నియోజకవర్గంలో రూ.371 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపీ రంజీత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, యెగ్గె మల్లేషం, జలమండలి ఎండీ దానకిశోర్, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, ఆపరేషన్ డైరెక్టర్-2 స్వామి, జెడ్పీ చైర్‌పర్సన్ అనితా హరినాథ్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజకీయ పోరాటంలో గెలిచేనా..?

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు చేపట్టిన తర్వాత యోగీ ఆదిత్యనాథ్ పరిపాలనపై తనదైన ముద్ర వేశారు. అవినీతి ఆరోపణలు లేకుండా అయిదేళ్ళ పరిపాలనా కాలాన్ని పూర్తి చేశారు. గత సీఎంలు నిర్లక్ష్యం చేసిన నోయిడా లాంటి ప్రాంతాలను పారిశ్రామిక కేంద్రాలుగా తీర్చి దిద్దారు. దేశ రాజధానికి సులభంగా, సురక్షితంగా చేరుకునేలా జాతీయ రహదారులను తీర్చి దిద్దారు. ఈ జాతీయ రహదారుల నిర్మాణానికి ప్రధాన అడ్డంకిగా కనిపించిన భూ సేకరణను చిన్నా, చితకా సమస్యలు మినహా పెద్దగా ఇబ్బందులు లేకుండా పూర్తి చేసారు. పలు అభివృద్ధి ప్రాజెక్టులను పట్టాలెక్కించారు. అదే సమయంలో హిందుత్వ ఎజెండాను తనదైన శైలిలో ముందుకు నడిపించారు. అయోధ్య లో రామ మందిర నిర్మాణాన్ని ప్రారంభించడం, కాశీ విశ్వేశ్వర ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడంతోపాటు ఘర్ వాపసీ అంటే అంతకు ముందు హిందుత్వాన్ని వీడి ఇతర మతాల్లో చేరిన వారిని తిరిగి హిందువులుగా మార్చడం వంటి అంశాలు యోగికిపుడు ప్రధాన సానుకూలాంశాలుగా కనిపిస్తున్నాయి. వీటికి తోడు ట్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం జాతీయ స్థాయిలో జరిగిన నిర్ణయాలే అయినా.. వాటి ప్రభావం యుపీలో అధికంగా కనిపించింది. దాంతో యుపీలోని హిందుత్వ వాదులు యోగికి బలమైన మద్దతు దారులుగా మారారు. ఈకారణంగానే యుపీలోని మిగిలిన రాజకీయ పార్టీలు సైతం హిందుత్వ అంశంపై సానుకూలంగా మాట్లాడాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది. సమాజ్ వాదీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఆలయాలను సందర్శించడం, ప్రియాంకా గాంధీ ఏకంగా వారణాసి దుర్గామాత గుడిలో పూజాధికాలు నిర్వహించడం, బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి జై శ్రీరామ్ నినాదాన్ని వినిపించడం వంటివి యోగి ప్రభావ ఫలితాలుగానే చూస్తున్నారు. ఒకప్పుడు యూపీ అంటే నేరాలకు ప్రసిద్ధి. కానీ యోగి ఆదిత్యనాథ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నేరగాళ్ళ ఆట కట్టించడంలో తనదైన శైలిని ప్రదర్శించారు. నేర చరితులు తమ పద్ధతి మార్చుకోవాలని, లేకపోతే యుపీని విడిచి వెళ్ళిపోవాలని ఆయన ప్రకటించారు. అదేసమయంలో నేరగాళ్ళ విషయంలో కఠినంగా వ్యవహరించేలా పోలీసు యంత్రాంగానికి ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. దాంతో యుపీలో గ్యాంగ్‌స్టర్ యాక్ట్ కింద పలు అరెస్టులు జరిగాయి. నేరగాళ్ళ ఎన్‌కౌంటర్లు కూడా పెద్ద ఎత్తునే జరిగాయి. ఈ తరహా ఉదంతాలు జరిగినపుడు యోగి ఎక్కడా వెనక్కి తగ్గలేదు సరికదా.. ఎవరైనా నేరాలు చేస్తే కాల్చివేతే తమ ప్రభుత్వ విధానమని బహిరంగంగా వ్యాఖ్యలు చేశారు. గత అయిదేళ్ళకాలంలో యుపీలో నేరాలు గణనీయంగా తగ్గాయి. దాంతో ఈ అంశాన్ని బీజేపీ ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో బాగా వినియోగించుకుంటోంది. రాష్ట్రంలో గన్ కల్చర్‌ని దాదాపు నిర్మూలించామని బీజేపీ నేతలు ప్రచారంలో విరివిగా ప్రస్తావిస్తున్నారు. యోగికి సానుకూలాంశాలు ఎలా వున్నాయో.. అదేసమయంలో ప్రతికూలాంశాలు కనిపిస్తున్నాయి. యుపీలో బలమైన వర్గంగా పేరున్న బ్రాహ్మణుల్లో యోగి పట్ల ఒకింత వ్యతిరేకత వుంది. ఆ రాష్ట్రంలో మరో బలమైన సామాజిక వర్గం ఠాకూర్ల (రాజ్ పుత్) వర్గానికి చెందిన యోగి ఆదిత్యనాథ్.. తన అయిదేళ్ళ పరిపాలనలో బ్రాహ్మణులను విస్మరించారని ఆ వర్గం భావిస్తోంది. అది యోగికి ప్రతికూలాంశంగా చెబుతున్నారు. అయితే బ్రాహ్మణుల్లో వ్యతిరేకతను తగ్గించుకునేందుకే ఇటీవల కాంగ్రెస్ పార్టీలో కీలక నేత జతిన్ ప్రసాదను పార్టీలో చేర్చుకున్నారు బీజేపీ నేతలు . అదేసయమంలో లఖీంపుర ఉదంతానికి బాధ్యునిగా భావిస్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా పై చర్యలకు బీజేపీ అధిష్టానం మొగ్గ చూపకపోవడానికి కారణం ఆయన బ్రాహ్మణ వర్గానికి చెందిన నాయకుడు కావడమేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం యుపీలో బ్రాహ్మణులు పది శాతం వున్నారు. వీరిని దూరం చేసుకున్న పార్టీ.. అధికారానికి కూడా దూరమవుతుందన్న అభిప్రాయం వుందక్కడ. 2007లో ఈ అంశాన్ని వ్యూహాత్మకంగా వినియోగించుకోవడం వల్లనే మాయావతి సీఎం కాగలిగారన్న విశ్లేషణలు చాలానే వచ్చాయి. ప్రస్తుతం బ్రాహ్మణుల ఓట్లు జాతీయవాదం స్ఫూర్తితోను, హిందుత్వ విధానం ఆధారంగాను బీజేపీకి గంపగుత్తగా పడతాయా అన్నది ఒకింత ప్రశ్నార్థకమేనంటున్నారు. మాయావతి చేసే ప్రయత్నాలు విఫయమైతే, యోగి పట్ల బ్రాహ్మణుల్లో సానుకూలత వ్యక్తమైతే తప్ప యుపీలో బీజేపీకి మరో దఫా పగ్గాలు దక్కవు అన్నది పరిశీలకుల అభిప్రాయం.ఇక అయిదేళ్ళ క్రితం అనూహ్యంగా ముఖ్యమంత్రి అయిన యోగి ఆదిత్యనాథ్.. పార్టీలో తనకంటే సీనియర్లను పూర్తిగా పక్కన పెట్టేశారని పలువురు నేతలు గుర్రుగా వున్నారు. నిజానికి బీజేపీలో ఎవరి స్థాయిలో వారికి నేతలందరికీ తగిన హోదా, ప్రాధాన్యత వుంటాయి. కానీ యోగి ముఖ్యమంత్రి అయ్యాక పరిస్థితి మారిపోయిందని పార్టీ వర్గాలంటున్నాయి. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని, మరోవైపు యుపీ బీజేపీని తన గుప్పిట పెట్టుకున్న ఆదిత్యనాథ్.. సీనియర్లకు విలువ లేకుండా చేశారని పలువురు ఆగ్రహంతో వున్నట్లు సమాచారం. తమ తమ ప్రాంతాల్లో ఏ చిన్న కార్యక్రమం చేపట్టాలన్న ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అనుమతి తీసుకోవాల్సి వస్తుందని పలువురు బీజేపీ నాయకులు ఆగ్రహంతో వున్నారని కథనాలు వస్తున్నాయి. ఈ అంశాన్ని గమనించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా తాను స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని చక్క దిద్దారు. తన వల్ల కాదని అనుకున్న సందర్భాలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, హోం శాఖా మంత్రి అమిత్ షాను రంగంలోకి దింపి అసంతృప్త నేతలను దారిలోకి తెచ్చేందుకు, పార్టీ విజయం కోసం పని చేసేందుకు నడ్డా యత్నించారు. వీరి యత్నాలు ఫలించి పలువురు యోగితో కలిసి నడుస్తున్నా.. ఇంకా కొందరు అసంతృప్తితో రగిలిపోతూనే వున్నారు. వీరి ప్రభావం మరింత ప్రతికూలంగా మారకపోతే యోగికి రెండో దఫా విజయం ఖాయమేనని, లేకపోతే ఇబ్బందేనని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇక యోగికి మరో ప్రధాన పరీక్ష పశ్చిమ ప్రాంత యుపీ నుంచేనన్న ఇంకో విశ్లేషణ కనిపిస్తోంది. ఇటీవల దాదాపు ఏడాదికాలంగా కొనసాగిన వ్యవసాయ చట్టాల వ్యతిరేక ఆందోళనకు పశ్చిమ యుపీనే కేంద్రమైంది. దానికి లఖీంపురా ఉదంతం తోడైంది. దాంతో ఈ ప్రాంతంలో బీజేపీ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, వాటి నుంచి తప్పించుకుని సానుకూల ఫలితాలు సాధించడం యోగికి నిజంగా అగ్ని పరీక్షేనని అంటున్నారు. దానికి తోడు అదే ప్రాంతంలో గతంలో అంటే కోవిడ్ పరిణామం మొదలుకాక ముందు పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. అయితే.. కరోనా ప్రభావాన్ని నివారించడంలో యోగి కఠినంగా పని చేసిన కారణంగా వ్యతిరేకత కొంత తగ్గినప్పటికీ.. కోవిడ్ తర్వాత వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా మరోసారి ఆందోళన చెలరేగడంతో ప్రభుత్వ వ్యతిరేకత మళ్ళీ పెరిగిందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈక్రమంలో పశ్చిమ యూపీలో సానుకూల ఫలితాలు రాబట్టడంలోనే యోగిని విజయం ప్రాప్తి వుందో లేదో తేలుతుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# పరిపాలన సౌలభ్యంగా ఉంటూ ప్రజలకు సత్వరమే సేవలకు నాంది




ధవళేశ్వరం ప్రజా పాలన ప్రతినిధి 30: రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో ధవళేశ్వరం బ్యారెజి సెంటర్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనా సౌలభ్యం కోసం ప్రజలకు సత్వర సేవలు అందించడం కోసం అభివృద్ధిని వేగవంతం చేయడంలో లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలను పునర్వ్యవస్థీకరించి 26 జిల్లాలను ఏర్పాటు చేయడం పై రాజమండ్రి రూరల్ నియోజకవర్గ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో ధవళేశ్వరం బ్యారెజ్ సెంటర్ నందు ప్రత్యేకంగా పుష్పలతో ఏర్పాటు చేసిన సీఎం జగన్ కటౌట్ ను ప్రదర్శించారు... ముందుగా బ్యారేజీ సెంటర్ నందు ఉభయ గోదావరి జిల్లాల ఆరాధ్యదైవం గోదావరి డెల్టా పితామహుడు సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, 25 అడుగుల ప్రత్యేకంగా పుష్పలతో ఏర్పాటు చేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డి కటౌట్ కు పుష్పాలతో పుష్పభిషేకం చేశారు. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ చారిత్రక నేపథ్యాన్ని ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి. కొత్త జిల్లాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి 26 జిల్లాలను ప్రకటించారని, సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పై అన్ని వర్గాల ప్రజలు మేధావులు ప్రజా సంఘ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిలు గిరజాల బాబు మరియు మిందే నాగేంద్ర, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మరిడయ్య, ఖాదీ బోర్డ్ డైరెక్టర్ పిల్లి నిర్మల కుమారి, హితకారిణి సమాజ్ డైరెక్టర్స్ దేవులపల్లి సరితా, ఉల్లూరి రాజు, మండలి వ్యవసాయ చైర్మన్ యిలి గోపాలం, బడుగు ప్రశాంత్ కుమార్,గరగ సుమన్ బాబు, నరాల మెహన్ బాబు, నరాల శ్రీను, స్.జి.డి ఛైర్మన్ దండబోయిన మూర్తి, న్.వి శేఖర్, గోలి దేవా, సాధనాల శివ, తలారి ప్రసాద్, రేగుల రాజు, హమీద్, షట్టర్ భాషా, పరేష్, చప్పిడి జ్యోతి, పెన్నాడ లక్ష్మీ, పట్టపగలు లక్ష్మీ,, సత్యగిరి, చంద్ర శేఖర్,జిల్లా టెలికం సభ్యులు గేదే అన్నపూర్ణరాజు, త్రిసభ్య కమిటి ఛైర్మన్ బొప్పన సుబ్బారావు, కురుమెళ్ళ ఆంజనేయులు, ముద్దల అను, సఫారీ నాయుడు, బాబ్జి రెడ్డి, ఇఓసీల్ జిహెలి, రంకాని రవి, పుచ్చ ప్రసన్న కుమార్, బిల్డర్ చిన్న, రంపచర్ల రమేష్, పెయ్యాల రాజేష్ , రాజా మౌళి, దుంపచంద్ర రెడ్డి, ఇమామ్, కామ రాజు, పీత రామ కృష్ణ, షేక్ మీరా వలి, చిర్ర గణేష్, పసలపూడి శ్రీనివాస్,న్యాయవాది చింతపర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విచారణ వేగవంతం చేసి దోషులను అరెస్ట్ తక్షణమే చెయ్యాలి

**దళిత సామాజిక వేత్త సిర్రా గోపి**



కోవ్వూరు రూరల్,ప్రజాపాలన ప్రతినిధి,జనవరి 30: కొవ్వూరు మండలం మలకపల్లి గ్రామంలో ద ళిత్ పాలోం హత్యవుదాంతంలో పలు దళితసంఘాలు,తల్లి తండ్రులు సామాజిక వేత్తలు,ఎస్.సి కమిషన్ 104 రోజులు ఐక్యంగా పోరాడి,ఎస్సి.ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి 10 రోజులు గడిచిన పశ్చిమ జిల్లా ఎస్సి.ఎస్టీ డి.ఎస్.పి విచారణ తక్షణమే వేగవంతం చేసి,క్రైమ్ నమోదు చేసి దోషులను అతిత్వరగా గుర్తించి అరెస్ట్ చేసి రిమైండ్ కి,పంపించాలి అని,బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బహుజన సామాజిక వేత్త సిర్రా గోపీ డిమాండ్ చేశారు.తల్లి తండ్రులకు న్యాయం జరిగేంత వరకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు,10 రోజులు గడిచిన ఇంకా విచారణ ఎందుకు పూర్తి కాలేదు అని ప్రశ్నించారు,విచారణ పేరుతో కాలయాపన వద్దు అని అధికారులు ఆ నిరుపేద తల్లితండ్రులకు, న్యాయం చెయ్యాలి అని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ఆచార్య ఎండ్లూరి సుధాకర్ కు దళిత సంఘాల నేతల నివాళి



రాజమండ్రి (సిటీ) ప్రజా పాలన ప్రతినిధి :దళిత సాహిత్యంలో తనదైన శైలిలో అక్షర పోరాటం చేసిన ప్రముఖ కవి, తెలుగు విశ్వవిద్యాలయం మాజీ పీఠాధిపతి ఎండ్లూరి సుధాకర్ మృతిపట్ల రాజమహేంద్రవరంలో దళిత సంఘాల నేతలు తీవ్ర దిగ్భ్రాంతికి గురై తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శనివారం ఉదయం అంబేద్కర్ భవన్లో ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘాల నేత తాళ్లూరి బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన ఎండ్లూరి సంతాప సభకు ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనారిటీ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి బాబ్జి , దళిత సంఘాల నేతలు కోరుకొండ చిరంజీవి, నక్క శ్రీ నగేష్, వైరాలో అప్పారావు, తాళ్లూరి విజయ్ కుమార్, సమ్మతం గన్నయ్య, నక్క సోమేశ్వర రావు ,డాక్టర్ చైతన్య శేఖర్, పీతల విజయ్ కుమార్, మారే వెంకటేశులు, సుందర్ సింగ్, దువ్వాడ రాజా, చింత అనిల్ బాబు, వైరాల రమేష్, ఎం వినోద్, టి రఫాయేలు హాజరయ్యారు. తొలుత వారంతా ఎండ్లూరి సుధాకర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎండ్లూరి సుధాకర్ తో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని ఆవేదన వ్యక్తం చేశారు. అక్షరమే ఆయుధం ,మల్లె మొగ్గల గొడుగు, వర్గీకరణీయం వంటి రచనల ద్వారా సమాజంలో చైతన్యాన్ని తీసుకువచ్చారని వారన్నారు. దళిత మేధావి వర్గానికి సుధాకర్ మృతి తీరని అన్నారు.

## కోనసీమ జిల్లాకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలి

**ఎస్సీఎస్టీ బీసీ మైనారిటీ ఎంప్లాయిస్అండ్ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షుడు మర్రి బాబ్జి**



రాజమండ్రి (సిటీ) ప్రజా పాలన ప్రతినిధి :రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో పెరిగిన కొత్త జిల్లాల లో ఒకటైన కోనసీమ నియోజకవర్గానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి బాబ్జి డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరం లోని కళా కేంద్రం సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో శనివారం జరిగిన దళిత సంఘాల ,దళిత ఉద్యోగ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు . కోనసీమ ప్రాంతంలో ఒక ఎంపీ స్థానం, మూడు అసెంబ్లీ స్థానాలు షెడ్యూల్ క్యాస్ట్ రిజర్వుడు ఉండటం, దళిత కవులు, రచయితలు, అభ్యుదయ వాదులు, ఉన్నత స్థాయి ఉద్యోగులు అందరికీ మార్గదర్శకంగా నిలిచిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అందువలన అత్యధిక శాతం జనాభా కలిగినటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను దృష్టిలో పెట్టుకుని కోనసీమ జిల్లాకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును పెట్టి అందరి మన్ననలను ఈ ప్రభుత్వం పొందాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘాల నేత కోరుకొండ చిరంజీవి మాట్లాడుతూ కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ అమలాపురం కేంద్రంగా చేస్తున్న దీక్షకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాను అన్నారు. తొలుత నేతలంతా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సమావేశంలో దళిత సంఘాల నేతలు తాళ్లూరి బాబు రాజేంద్ర ప్రసాద్, నక్క శ్రీ నగేష్, వైరాల అప్పారావు, తాళ్లూరి విజయ్ కుమార్, సమ్మతం గన్నయ్య, నక్క సోమేశ్వర రావు ,డాక్టర్ చైతన్య శేఖర్, పీతల విజయ్ కుమార్, మారే వెంకటేశులు,సోదదాసి సుందర్ సింగ్,దువ్వాడ రాజా, అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ చింత అనిల్ బాబు, వైరాల రమేష్,ఎం వినోద్, టి రఫాయేలు తదితరులు పాల్గొన్నారు.

## "బాపట్ల జిల్లా సాధనలో అపర భగీరథుడు, అందరివాడు, అజాతశత్రువు "కోన రఘుపతి



బాపట్ల ప్రజాపాలన :రాష్ట్ర ప్రజలకు పాలనా మరింత చేరువ చేసేందుకు 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ ను 26 జిల్లాలుగా విభజించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి నేతృత్వంలో బాపట్లలో ఏర్పాటు చేసిన సభ విజయవంతమయింది.డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మాట్లాడుతూ... రాబోయే సంవత్సరం లోపు బాపట్ల లో మొదటి విమానం దిగే అవకాశం ఉంది..బాపట్ల జిల్లాకు ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు 300 ఎకరాలు అటవీ భూమిని ఎయిర్ఫోర్స్ వారికి అప్పగించటం ద్వారా... అందరూ ఎయిర్ పోర్టు వాడుకునే విధంగా చర్యలు తీసుకుంటా మని ఎపి డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ప్రకటించారు. కొత్త జిల్లాలను రాష్ట్ర ప్రజలు మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారు.బాపట్ల కేంద్రంగా భావపురి జిల్లా ప్రకటించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ కి ధన్యవాదాలు. ఈ ఆత్మీయ సభలోఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్,వేమూరు ఎమ్మెల్యే మేరుగ నాగార్జున ,చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం, పర్చూరు నియోజకవర్గ ఇంచార్జి రావి రామనాధం బాబు,ఎమ్మెల్సీ పోతుల సునీత,మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు బాపట్ల జిల్లాను అభివృద్ధి చేయడానికి అవసరమైన కృషి చేస్తామని తెలిపారు .

## అంబేద్కర్ ఫోటో తొలగించాలనే దానిని ఖండించిన దళిత ఉద్యోగ సంఘం

నందిగామ జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి ఇటీవల గణతంత్ర దినోత్సవం రోజున బెంగళూరులోనిరా యచూరు కోర్టు ప్రాంగణంలో ఆ కోర్టు ప్రధాన న్యాయ మూర్తి అంబేద్కర్ ఫోటో ని తొలగించాలని తొలగించి న తర్వాతే జాతీయ జెండా ఎగర వేస్తానని చెప్పడం అనేక దళిత సంఘాలు ఆగ్రహానికి గురి చేశాయి గొ ప్ప రాజనీతిజ్ఞు డు ప్రపంచ మేధావి అభ్యుదయవాది అయినటు వం టి అంబేద్కర్ గణతంత్ర దినోత్సవ వే డుకల్లో ఆయన ఫొటోను తొలగించమనడం అగ్రకుల అహంకారానికి నిదర్శనంఅన్నారు ఇలాంటి ఘటన లు పునరావృతం కాకుండా చూడాలని కేంద్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చే శారు ఇలా చేసిన న్యాయమూ ర్తిపై తక్షణమే చర్యల కు ఉపక్రమించాలని కేంద్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చే శారు ఈ కార్యక్రమంలో శేఖర్ రా వు డివైస్ దాసు,శౌరి దేవదత్తం జాన్ బాబు తదితరు లు తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థిని పట్ల కీచక ఉపాధ్యాయుడు మేకల సురేష్ అకృత్యం

**ఉపాధ్యాయుడు గాలింపు: ఎస్సై జగన్**



దివాన్ చెరువు: ప్రజా పాలన ప్రతినిధి : రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా బొమ్మూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దివాన్ చెరువు ప్రాంతంలో ఒక ప్రైవేటు పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న బాలికపై అదే పాఠశాలలో సోషల్ టీచర్ గా పని చేస్తున్న మేకల సురేష్ లైంగికంగా బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తిండంతో తీవ్ర భయాందోళనకు గురైన బాలిక తన తల్లిదండ్రులకు విషయం చెప్పగా బాలిక తల్లిదండ్రులు జనవరి 27వ తేదీన బొమ్మూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి చర్య తీసుకోవాల్సిందిగా పోలీసు శాఖ వారిని కోరారు. బాధితుల ఫిర్యాదు మేరకు బొమ్మూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అజ్ఞాతంలోకి వెళ్లిన ఉపాధ్యాయుడు మేకల సురేష్ కొరకు గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై జగన్ మీడియాకు సమాచారం ఇచ్చారు.

## దేవాలయాలను అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలి: సామినేని ఉదయభాను

వత్సవాయి జనవరి 29 ప్రజా పాలన ప్రతినిధి:మండ



లంలోనిమక్కపేటగ్రామంలోరాజగోపాలవేణుగోపాలస్వామి మరియు కాశీ విశ్వేశ్వరస్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మ రియు పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట శాసనసభ సభ్యు లు శ్రీ.సామినేని ఉద యభాను పాల్గొన్నారుఈ సం దర్భంగాఅయన గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్ర భుత్వం దేవాలయధర్మాదాయ శాఖలో భాగంగా పా లకవర్గ సభ్యులుగాఎన్నికైన మీరందరూ కూడా రా జగోపాలవేణుగోపాల స్వామి మరియు కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయాలను ఎంతో ఆధ్యాత్మిక శోభ ను తీసుకురావాలని మన ముఖ్యమంత్రి జగన్ మో హన్ రెడ్డి గారు దేవాలయాలను ఎంతగానో అభివృద్ధి చేస్తున్నారని అలాగే మీరు కూడా వచ్చే భక్తులకు అ సౌకర్యాలు లేకుండా చూసుకోవాలని అలాగే రాజగో పాల వేణుగోపాల స్వామి మరియు కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయాలను అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో కె డిసిసి బ్యాంక్ చెర్మెన్ తన్నీరునాగేశ్వరరావు,మార్కెట్ యార్డ్ చెర్మెన్ పొదిలి పద్మలక్ష్మినారాయణ,వత్సవాయి మండల జడ్పిటిసి దేవమణి, సర్పంచ్ గూడేటి సారమ్మ, ఎంపిటిసి ఆళ్ల కుమారి, సొసైటీ మరియు గ్రామపార్టీ అధ్యక్షులు కనగాల రమేష్,కొమ్మరిగిరి భా రత్వజ్,గ్రామ నాయకులు కనగాలభాస్కరరావు,యజ్ఞ నారాయణశర్మ,కట్ట గురవయ్య,భట్టు భాస్కర్,కొం డ బోలు కోటేశ్వరరావు,రామకోటి,ఆలయ హరి దుర్గ ప్ర సాద్ రావు,ఆలయాల చెర్మెన్ కొండబోలు నాయర ణ రావు,బొల్లంకొండ లక్ష్మీనారాయణ, పాలకవర్గ సభ్యు లు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం అంజాద్ భాషా ను మర్యాద పూర్వకంగా కలసిన జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ అధ్యక్షులు ఎం.డి కరీంఖాన్



కాకినాడ( సిటీ) ప్రజా పాలన ప్రతినిధి : కాకినాడ నగరంలో పోలీస్ రిసర్వ్ లైన్ వద్ద నూతనంగా నిర్మించిన మస్జిద్ -ఏ షరిఫైన్ సుమారు 10 కోటి రూపాయలతో ముస్లిం మైనారిటీ వివిధ అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల పర్యటన లో భాగంగా తూర్పుగోదావరి జిల్లాకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ బాషా ను పూల బొకే మరియు శాలువా కప్పి మర్యాద పూర్వకంగా కలసిన తూర్పుగోదావరి జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ అధ్యక్షులు ఎం.డి కరీంఖాన్ మరియు తదితర ముస్లిం పెద్దలు ఆయనను కలసిన వారులో ఉన్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 30, జనవరి 2022

# అసంతృప్తి జాడలు

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పకడ్బందీ విధాన రూపకల్పన కొరవడితే పర్యవసానాలెలా ఉంటాయో నాలుగు రోజులుగా ఆగ్రహంతో రగులుతున్న ఉత్తరప్రదేశ్, బిహార్ యువత నిరూపిస్తున్నారు. త్వరలో కొత్త బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ పరిణామాలను పరిగణనలోకి తీసుకోవాలి. యువ జనాభా అధికంగా ఉన్న ఆ రెండు రాష్ట్రాల్లోనూ చోటుచేసుకుంటున్న ఘటనలను విపక్షాల కుట్రగా కొట్టిపారేయడం లేదా యాదృచ్ఛికంగా తలెత్తిన సమస్యగా భావించడం సులభం.కానీ నిరుద్యోగ భారతంలో అంతర్లీనంగా గూడుకట్టుకుంటున్న అసంతృప్తిని ఆ ఉదంతాలు వెల్లడిస్తున్నాయని గ్రహించాల్సిన అవసరం ఉంది. ఆగ్రహోదగ్రులైన యువత బిహార్‌లోని గయలో ఒక ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌కు నిప్పు పెట్టగా... ఆ రాష్ట్రంలోని సమస్తీ పూర్, బక్సార్, భోజ్‌పూర్, ముజఫర్‌పూర్, పట్నా తదితర నగరాల్లో వేలాదిమంది యువకులు ధర్నా చేశారు. రైల్వే ఆస్తుల్ని ధ్వంసం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ తదితరచోట్ల రైలు పట్టాలపై ధర్నాలు జరిగాయి. రిపబ్లిక్ డే రోజున అక్కడి ప్రయాగ్‌రాజ్‌లో యువకులున్న హాస్టళ్లపై పోలీసులు దాడికి దిగారు. ఉద్యమ మూలాలు గమనిస్తే యువత ఆగ్రహానికి కారణం అర్థమవుతుంది. రైల్వే శాఖలో సాంకేతికేతర విభాగాల సిబ్బంది నియామకాల కోసం ఎప్పుడో 2019 మార్చిలో 35,281 పోస్టుల కోసం ఒక నోటిఫికేషన్ వెలువడింది. ఈ ప్రవేశ పరీక్షకు కోటి 25 లక్షలమంది దరఖాస్తు చేసు కున్నారు. కరోనా విజృంభణతో చాలా ఆలస్యంగా సంబంధిత పరీక్షను ఆన్‌లైన్‌లో నిరుడు నిర్వ హించారు. ఈ నెల 14న విడుదల చేసిన ఫలితాల్లో ఏడు లక్షలమంది అర్హులుగా తేలారు. అంటే ఒక్కో పోస్టుకు 20 మంది పోటీ పడాలి. కానీ తొలుత నోటిఫికేషన్‌లో చెప్పినదానికి భిన్నంగా వచ్చే నెల 14, 18 తేదీల్లో మరో అర్హత పరీక్ష నిర్వహించబోతున్నట్టు రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. ఆ పరీక్షలో ఒక్కో పోస్టుకు 8 మందిని ఎంపిక చేసి వారికి ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు.ఇదే అభ్యర్థులకు ఆగ్రహం కలిగించింది. నోటిఫికేషన్‌లో కేవలం ఒక్క అర్హత పరీక్ష ఉంటుందని ప్రక టించి, ఇప్పుడు దాన్నెలా మారుస్తారని యువత నిలదీసింది. దానికితోడు పరీక్షల్లో గోల్‌మాల్ జరిగిందన్న వదంతులు వ్యాపించాయి. వారి అభ్యంతరాలు మీడియాలో ప్రముఖంగా రాకపోయి ఉండొచ్చుగానీ... పక్షం రోజులుగా ట్విటర్, ఫేస్‌బుక్ తదితర మాధ్యమాల్లో అవి హోరెత్తు తున్నాయి. అర్హులుగా తేలినవారికి తక్షణం ఇంటర్వ్యూలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఆ పోస్టులకు టెన్త్, ఇంటర్ అర్హతలుగా ప్రకటించి, పట్టభద్రులకు ఎందుకు చోటిచ్చారని ప్రశ్నిం చారు. రెండేళ్లపాటు నిద్రాహారాలు మాని చదువుకున్నామని, కోచింగ్ కేంద్రాల కోసం వేలకు వేలు ఖర్చుపెట్టామని మొరపెట్టుకున్నారు. కానీ నిలువెల్లా కళ్లున్న కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉండిపోయింది. కనీసం రైల్వే మంత్రిత్వ శాఖలోని బాధ్యులైనా ఈ సమస్యపై దృష్టి పెట్టలేక పోయారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు రెండో పరీక్షను ఇప్పుడు తాత్కాలికంగా నిలిపే శారు. అభ్యంతరాల పరిశీలనకు కమిటీ ఏర్పాటైంది. దేశంలో వాస్తవ పరిస్థితులేమిటో ప్రభుత్వ పత్రాల్లో కనబడకపోవచ్చు... అంతా సవ్యంగానే ఉన్నదని అధికారపక్షం పదే పదే చెబుతూ ఉండొచ్చు. కానీ క్షేత్ర స్థాయి వాస్తవాలు వేరుగా ఉన్నాయని భారతీయ ఆర్థిక వ్యవస్థ పర్యవేక్షణ కేంద్రం(సీఎంఐఈ) గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఉద్యోగిత రేటు డిసెంబర్ 2016లో 43 శాతం ఉంటే 2021 డిసెంబర్ నాటికి అది 37 శాతానికి పడిపోయింది. ఉత్తరప్రదేశ్‌లో అది 32.8 శాతం మించి లేదు. పైగా అనేకులు క్రమబద్ధంగా జీతా లొచ్చే ఉద్యోగాలు కోల్పోయి, రోజు కూలీలుగా మారారు. ప్రభుత్వ ఉద్యోగాలు రోజురోజుకూ కుంచించుకుపోతున్నాయి. రిటైరవుతున్నవారి సంఖ్యకు అనుగుణంగా నియామకాలు ఉండటం లేదు. ఇప్పటికీ ఉద్యో గాలివ్వడంలో అగ్రభాగంలో ఉన్న రైల్వే శాఖలో పదేళ్లక్రితంతో పోలిస్తే సుమారు అయిదు లక్షల ఉద్యోగాలు మాయమయ్యాయి. దానికితోడు పబ్లిక్ రంగ సంస్థలు క్రమేపీ ప్రైవేటు పరమవుతున్నాయి. అక్కడా ఉద్యోగావకాశాలు పెద్దగా ఉండటం లేదు. ఉన్నా ప్రభుత్వో ద్యోగంతో పోలిస్తే అక్కడ ఉద్యోగ భద్రత తక్కువ. ఇది చాలదన్నట్టు లేబర్ కోడ్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నిరుడు తీసుకొచ్చిన 3 చట్టాలు అమల్లోకొస్తే ఆ భద్రత మరింత దిగజారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో యువతలో ప్రభుత్వోద్యోగం సంపాదించాలన్న ఆత్రుత పెరగడంలో ఆశ్చర్యం లేదు. అది వచ్చినట్టే వచ్చి చేజారిపోతున్నదన్న అభిప్రాయం కలిగితే ఇక చెప్పేదేముంది? కోర్కెల సాధన కోసం హింసామార్గం అవలంబించడం ఎంతమాత్రమూ సమర్థనీయం కాదు. కానీ ఇందుకు దారితీసిన కారణాలేమిటో పాలకులు సానుభూతితో అర్థం చేసుకోవాలి. దేశ ఆర్థిక వ్యవస్థ గురించి ప్రభుత్వ గణాంకాలు ఏం ఊదరగొడుతున్నా, తయారీ రంగ పరిశ్రమలు ఊపందు కోనిదే ఉద్యోగావకాశాలు పెరగవు. రోజు కూలీలుగా బతుకీడుస్తున్న యువతకు భద్రత కలిగిన, గౌరవప్రదమైన ఉపాధి దొరకనిదే వారిలోని అసంతృప్తీ, ఆగ్రహమూ చల్లారవు. కనుక ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం తన విధానాలను పదునెక్కించాలి. వచ్చే బడ్జెట్‌లో నికరమైన పథకాలకు చోటీయాలి. ప్రసంగాలతో పొద్దుపుచ్చి, ఎన్నికల్లో ఇతరేతర భావోద్వేగాలను రెచ్చగొడితే నాలుగు ఓట్లు రాలవచ్చేమోగానీ... సమస్యలు మాయం కావని గ్రహించాలి.

# హిందూత్వపై గాంధీ పోరు



మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ దక్షిణాఫ్రికా నుంచి భారత్‌కు తిరిగివచ్చిన తొలిరోజులవి. 1915 ఏప్రిల్‌లో ఆయన ఢిల్లీలోని సెయింట్. స్టీఫెన్స్ కళాశాలలో విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. అప్పటికి కొద్ది వారాల క్రితం పూణేలో మరణించిన తన గురువు గోపాలకృష్ణ గోఖలే గురించి గాంధీ ప్రముఖంగా ప్రస్తావించారు. 'గోఖలే హిందూ మతస్థుడు. అయితే ఉత్తమ ధార్మికుడు. ఒక హిందూ సన్యాసి ఆయన వద్దకు వచ్చి ముస్లింలను అణచివేసేలా హిందువుల రాజకీయ ఉన్నతికి కృషి చేయాలని ప్రతిపాదించారు. తన సూచనకు మద్దతుగా హిందూ మతపరమైన అనేక కారణాలను వెల్లడించారు. ఆ వ్యక్తికి గోఖలే ఇలా సమాధానమిచ్చారు: "ఒక హిందువుగా ఉండేందుకు మీరు కోరుతున్నవన్నీ నేను చేసి తీరవలసి వస్తే, దయచేసి ఈ గోఖలే హిందూ మతస్థుడు కాదని విదేశీ పత్రికలలో రాయండి".'ఇరవయ్యో శతాబ్ది తొలి దశకాలలో కొంతమంది హిందూ రాజకీయవేత్తలతో పాటు పలువురు హిందూ మత పెద్దలు జన సంఖ్యాధిక్యత దృష్ట్యా భారతదేశ రాజకీయాలు, పరిపాలనలో ఆధిపత్య పాత్ర వహించేందుకు హిందువులకు హక్కు ఉందని వాదించారు. ఈ అభిప్రాయాన్ని గాంధీ నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. తన మార్గదర్శి గోఖలే వలే, గాంధీ కూడా భారత్‌ను ఒక హిందూ జాతిగా నిర్వచించేందుకు నిరాకరించారు. గోఖలే మాదిరిగానే గాంధీ సైతం హిందువులు, ముస్లింల మధ్య సామరస్య సేతువులను నిర్మించేందుకు నిరంతరం కృషి చేశారు. ఈ నిష్పాక్షిక వైఖరి, ప్రగాఢ మానవతా దృక్పథం హిందూ మత దురభిమానులకు తీవ్ర ఆగ్రహం కలిగించింది. దేశ నాయకుడుగా గాంధీ ప్రజాజీవితం పొడుగునా ఆ మహాత్ముడిని వారు వ్యతిరేకిస్తూ వచ్చారు. అంతిమంగా, 74 సంవత్సరాల క్రితం ఇదే వారం ఆయన్ని అంతమొందించారు. హంతకుడు నాథూరామ్ గాడ్సేకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌తో 1940 దశకం తొలినాళ్ల నుంచి, 1948 జనవరి 30న గాంధీని హత్య చేసేంతవరకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయనేందుకు విశ్వసనీయమైన సాక్ష్యాధారాలను ధీరేంద్ర కె. ఝా ఇటీవల తన 'గాంధీస్ అసాసిన్' అన్న పుస్తకంలో సవివరంగా వెల్లడించారు. గాంధీ హత్యలో తమ ప్రమేయం ఏమీ లేదన్న సంఘీయుల వాదన సత్య శోధనలో నిలవదని ఆయన స్పష్టం చేశారు. సంఘ్‌తో గాడ్సేకు వ్యక్తిగత అనుబంధాలకు ఆవల ప్రగాఢ సైద్ధాంతిక సంబంధం ఉంది. ఈ దేశ రాజకీయ, సాంస్కృతిక జీవితంలో హిందువులకు మాత్రమే సర్వోన్నత స్థానం ఉండితీరాలన్న గాడ్సే వాదనతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నాడు ఏకీభవించిందిబీ నేడు సైతం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. ముస్లింలు, క్రైస్తవుల కంటే హిందువులే మరింత స్వతస్సిద్ధ భారతీయులనే భావన స్ఫూర్తితో సంఘ్ పరివార్ ఆలోచనలు, ఆచరణలు సాగుతున్నాయి. ఇవి గాంధేయ చింతనకు, ఆచరణకు పూర్తిగా విరుద్ధమైనవి. భారతదేశం హిందువులది మాత్రమే కాదని, అన్ని మతాల వారికీ దానిపై సమాన హక్కులు ఉన్నాయని గాంధీ విశ్వసించారు. ఆయన నైతిక దార్శనికత, రాజకీయ కార్యాచరణలో ఈ సమ్మిళిత భారత్ భావన సంపూర్ణంగా ప్రతిఫలించింది. ఆయన రాసిన 'కాంగ్రెస్ నిర్మాణాత్మక కార్యక్రమం' అనే ఒక చిన్న పుస్తకాన్ని ఈ సందర్భంగా పరిశీలించవలసి ఉంది. 'మత సామరస్యమే' కాంగ్రెస్ కార్యక్రమంలో మొదటి అంశమని 1945లో ప్రచురితమైన ఆ పుస్తకంలో మహాత్ముడు రాశారు. అంటరానితనం నిర్మూలన, ఖాదీ ప్రచారం, మహిళాభ్యున్నతి, ఆర్థిక సమానత్వ సాధన (ఇవి సైతం ఆయన ఔదలదాల్చిన లక్ష్యాలు, ఆదర్శాలు) మొదలైన వాటికి 'మత సామరస్యం' తరువాతే ప్రాధాన్యమివ్వాలని ఆయన పేర్కొన్నారు. గాంధీ ఇంకా ఇలా రాశారు: 'మత సామరస్యాన్ని సాధించేందుకు ప్రతి కాంగ్రెస్‌వాది తన మతం ఏదైనప్పటికీ తన వ్యక్తిగత జీవితంలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్, జొరాస్ట్రియన్, యూదు తదితర మతాల ఉపదేశాలు, ఆచారాలకు సముచిత స్థానం కల్పించాలని' ఆయన ఉద్బోధించారు. భారత్‌లో నివశిస్తున్న కోట్లాది ప్రజలలో ప్రతి ఒక్కరితో ప్రతి కాంగ్రెస్‌వాది తాదాత్మ్యత చెందాలి. ఇందుకు ప్రతి కాంగ్రెస్‌వాది తన స్వీయమతేతర వ్యక్తులతో వ్యక్తిగత స్నేహ సంబంధాలను కలిగివుండాలి. సొంత మతాన్ని గౌరవించిన విధంగానే ఇతర మతాలను గౌరవించడం తన విధ్యుక్త ధర్మంగా ప్రతి కాంగ్రెస్‌వాది భావించాలి'.రెండు సంవత్సరాల అనంతరం బ్రిటిష్ ఇండియాను మత ప్రాతిపదికన రెండు దేశాలుగా విభజించడాన్ని నిరోధించడంలో మహాత్ముడు విఫలమయ్యారు. అయితే ఆయన నైరాశ్యంలో మునిగిపోలేదు. కర్మ వాదంతో సాంత్వన పొందడానికి ప్రయత్నించలేదు. పగ, ప్రతీకార భావాలను దరిచేరనివ్వలేదు. భారత్‌లో ఉండిపోవడానికి నిర్ణయించుకున్న ముస్లింలకు సమానహక్కులు, సమ పౌరసత్వాన్ని కల్పించేందుకు మహాత్ముడు తన సర్వశక్తులను వినియోగించారు. మత సామరస్యాన్ని కాపాడేందుకు 1947 సెప్టెంబర్‌లో కలకత్తాలోను, 1948 జనవరిలో ఢిల్లీలోను ఆయన నిరాహారదీక్షలు నిర్వహించారు. వీటి గురించి చాలామంది ఎంతో విస్తృతంగా రాశారు. ఇంతగా సుప్రసిద్ధం కాని, అయితే సమప్రాధాన్యం గలది మరొకటి ఉంది. అది, 1947 నవంబర్ 15న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఇచ్చిన ఉపన్యాసం. 'మీరందరూ కాంగ్రెస్ మౌలిక ధర్మాన్ని సత్యనిష్ఠతో పాటించాలి. హిందువులు, ముస్లింలను సమైక్యపరచాలి. కాంగ్రెస్ గత అరవై సంవత్సరాలుగా ఈ ఆదర్శానికి కట్టుబడి కృషి చేస్తోంది. హిందువుల ప్రయోజనాల కోవే తాను పాటుపడతానని కాంగ్రెస్ ఎన్నడూ చెప్పలేదు. కాంగ్రెస్ పుట్టిననాటి నుంచి ఔదలదాల్చిన ఆదర్శానికి భిన్నంగా మనం ఇప్పుడు వ్యవహరించడం పూర్తిగా అధర్మం. కాంగ్రెస్ సమస్త భారతీయుల సంస్థ. ఈ దేశంలో నివసిస్తున్న వారు హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, పార్సీలు ఎవరైనా సరే ఈ దేశంలో నివసిస్తున్న వారి పట్ల కాంగ్రెస్ ఎటువంటి భేదభావం చూపదు. అది ప్రతి ఒక్కరి పక్షాన నిలబడే సంస్థ'.సర్వమత సమానత్వాన్ని విశ్వసించి, భారత్ సమస్త భారతీయులది అనే భావనను దేశ ప్రజలలో నెలకొల్పినందునే గాంధీని హతమార్చారు. గాంధీ మరణానంతరం తాము చేయవలసినదేమిటో చర్చించుకోవడానికి ఆయన అనుయాయులు సేవాగ్రాంలో సమావేశమయ్యారు. వారి చర్చలలో ఆరెస్సెస్ ప్రస్తావన ప్రముఖంగా చోటు చేసుకుంది. హంతకుడు గాడ్సే ఆ సంస్థ సభ్యుడు అనే కారణంతో కాకుండా సర్వసంఘ్ చాలక్ ఎమ్ఎస్ గోల్వాల్కర్, గాంధీ హత్యకు ముందు రోజుల్లో మతోన్మాదాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం వల్లే ఆ గాంధేయుల సమాలోచనల్లో సంఘ్ ప్రస్తావన అనివార్యమయింది. 1948 మార్చిలో జరిగిన ఆ సమావేశంలో వినోబా భావే మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంపూర్ణంగా ఫాసిస్ట్ స్వభావంతో వ్యవహరించే సంస్థ అని విమర్శించారు. 'సంఘ్ సభ్యులు ఇతరులను విశ్వాసంలోకి తీసుకోరు. గాంధీజీ సూత్రం సత్యం. సంఘీయుల సూత్రం అసత్యంగా కనిపిస్తుంది. ఈ అసత్యమే వారి తాత్త్వికత, కార్యాచరణకు ప్రాతిపదికగా ఉన్నదని' వినోబా భావే అన్నారు. గాంధీ నాయకత్వంలోని జాతీయోద్యమానికి, హిందూత్వ భావజాల ప్రతిపాదకుల మధ్య ఉన్న తేడాను వినోబా ఇలా విశదీకరించారు: 'ఆరెస్సెస్ పద్ధతులు మన పద్ధతులకు పూర్తిగా విరుద్ధమైనవి. దేశ స్వాతంత్ర్యం కోసం మనం జైలుకు వెళ్ళినప్పుడు వారు సైన్యంలోనూ, పోలీసు విభాగంలోనూ చేరారు. హిందువులు%--%ముస్లింల మధ్య అల్లర్లు జరగడానికి ఎక్కడ ఆస్కారముంటుందో అక్కడ వారు అత్యంత శీఘ్రంగా ప్రత్యక్షమవుతారు. వారి వ్యవహారం తమకు ప్రయోజనకరమని బ్రిటిష్ పాలకులు భావించారు. సంఘీయులను ప్రోత్సహించారు. ఆ నైతిక మద్దతు పర్యవసానాలను ఇప్పుడు మనం ఎదుర్కోవలసి ఉంది'. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకలాపాలను సన్నిహితంగా పరిశీలించిన గాంధీ అనుయాయులలో పలువురు వినోబా భావే అవగాహనతతో ఏకీభవించారు. వారిలో ఒకరు కె.జి. మష్రువాలా. ఆరెస్సెస్ నాయకులు తమ సంస్థ భావజాలం గురించి మరాఠీ భాషలో రాసిన వివిధ పుస్తకాలను మష్రువాలా క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. వినోబా వలే గాంధీ ఆంతరంగిక బృందంలో సభ్యుడైన మష్రువాలా 1948 డిసెంబర్ 19 'హరిజన్' పత్రికలో ఇలా రాశారు: 'సంఘ్ వ్యవహారాలను నేను చాలా సంవత్సరాలుగా పరిశీలిస్తూ వస్తున్నాను. ఆ సంస్థ పట్ల నా అనుమానాలు అంతకంతకూ బలపడ్డాయి'. 'హిందూ మతాన్ని ప్రేమించు, ఏ మతాన్నీ ద్వేషించవద్దు' అనేది సంఘ్ నినాదం. అయితే నా అభిప్రాయంలో ఆ నినాదంలోని రెండో భాగం నిజం కాదు. ముస్లింలను ద్వేష భావంతోను, ఏవగింపుతోను చూడాలనే సంఘ్ గురించి నేను విన్నవీ, కన్నవీ, చదివినవీ అన్నీ ముస్లింల పట్ల ద్వేషభావాన్ని కలిగించేవిగా ఉన్నాయి.

వారి పట్ల ఏవగింపును ప్రోత్సహిస్తున్నాయి. మష్రువాలా సరిగానే చెప్పారు. ముస్లింల పట్ల విద్వేషం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధాన సూత్రం. ఆ సంస్థకు సుదీర్ఘకాలం పాటు సర్ సంఘ్ చాలక్‌గా ఉన్న ఎమ్ఎస్ గోల్వాల్కర్ రచనల్లో అది సమృద్ధంగా వ్యక్తమయింది. 1948లో వలే 2022లోనూ మైనారిటీ వర్గాలను ఉద్దేశపూర్వకంగా నిందించే హిందూత్వ భావజాలం, బహుళత్వ, సమ్మిళిత గాంధీవాదం మధ్య పెద్ద వ్యత్యాసం అలానే ఉండిపోయింది. అప్పటి వలే ఇప్పుడూ భారతీయులు ఆ రెండిటిలో ఏదో ఒకదాన్ని ఎంచుకోవలసివుంది. మనమెంత వివేకశీలురమూ, ధైర్యవంతులమో, లేదా విజ్ఞత, సాహసమూ చూపగలమో అన్న దానిపైనే మన సమున్నత భారత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య భవిష్యత్తు ఆధారపడి ఉన్నది.

# ఎన్నోసార్లు

ఈ కవిత్వారణ్యంలో కూలింది దేహమే..ఎన్నోసార్లు
ఈ కవి కవిత్వ గుండె చప్పుడు విన్నాను
ఇప్పుడది ఆగిపోయింది
ఎన్నోసార్లు ఈ కవి షాయిరాలై ప్రవహించాడు
ఇప్పుడవి జనం గుండెల అలవరసలమీద ప్రసారం అవుతున్నాయి
ఎన్నోసార్లు దుఃఖనిరుత్సాహలు తాండవించినచోట
ఈ కవి ఆశల కవితలను నాటుతూ కనిపించేవాడు
పేదల అమ్ములపొదిలో ఆయుధమై ఉండేవాడు
ఇప్పుడొక బతికిన కవిని వెదుక్కుని మా సైన్యంలో చేర్చుకోవాలి
ఎన్నో బాధల వరదల్లో ఈ కవి శిలలా నిలబడి
అలవోకగా నిరసన కవితలు సంధిస్తూ ఉండేవాడు
ఇప్పుడొక సందర్భోచిత కవిత్వం రాసే మొనగాడిని వెదుక్కోవాలి
ఈ రత్నకిరీటాన్ని పెట్టుకోగల మరొక కవిని అన్వేషించాలి
కవిత్వాభిమానులంతా కలిసిరండి ఆయన శవపేటికను భుజాలమీద మోద్దాం
సమాధిలోకి రాళ్ళువేసేవాళ్ళు చింతించకండి
ఆతను మళ్ళీ జనం నాలుకల మీద కవిత్వమై లేస్తాడు
చావులేని పద్యానికి ముగింపు ఉంటుందోలేదో
చేవ చావని కవిత్వానికి మరణమూ ఉండదు



ఒక గొప్ప పద్యం ఒక గొప్ప గళం మూగపోయింది
కొన్ని మహావృక్షాలు కూలినట్లు కవిత్వారణ్యంలో కూలింది దేహమే..

# కాంగ్రెస్ సభ్యత్వం ప్రజలందరికి భరోసానిస్తుంది....





ఎర్రుపాలెం జనవరి 29 ప్రజా పాలన ప్రతినిధి:కార్యకర్తలందరు కష్టపడి సభ్యత్వ నమోదు చేయాలి సభ్యత్వనమోదు కార్యక్రమం ఎర్రుపాలెం మండల ఇన్ చార్జ్ పెంద్ర అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి. కాంగ్రెస్ సభ్యత్వం కుటుంబానికి భరోసానిస్తుందని, అందుకే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోవాలని సభ్యత్వ నమోదు కార్యక్రమ ఎర్రుపాలెం నియోజకవర్గ ఇన్ చార్జ్ పెంద్ర అంజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. శనివారం మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండలంలోని మీనవోలు, తక్కెలపాడు, ములుగుమూడు, ఇనగాలి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుండగా, ఇంచార్జ్ పెంద్ర అంజయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం అనేక సంక్షేమాభివద్ధి పథకాలను ప్రవేశపెట్టిందని, ఆ పథకాలు ప్రజలకు ఎంతగానో సంతోషపెట్టాయని, ప్రజలందరికి ఆ పథకాలు అందే విధంగా ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయని తెలిపారు. కానీ నేటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తారులో అన్నంపెట్టి కుక్కలను ఎగేసినట్లుగా నియోజకవర్గానికి కొంత మందికి పథకాన్ని అమలు చేస్తామని చెప్పి ప్రజలందరు ఆశ పెట్టి పథకాన్ని నీరుగారుస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ఒకే సారి రుణమాఫీ ప్రకటించి రైతులకు మేలు చేస్తే, నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రుణమాఫీ అని చెప్పి మాటలతో కాలాన్ని వెల్లదిస్తున్నాయని ఆరోపించారు. ఎరువులు, విత్తనాల ధరలను అమాతంగా పెంచేసి, రైతు బంధు అంటూ రైతుల సొమ్ముతో రైతులకు రైతుబంధు ఇస్తున్నారని, అది కాస్త మా ప్రభుత్వ క్రెడెట్ అని చెప్పుకుంటు న్నారని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను కల్పించకుండా రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయకుండా నువ్వంటే, నువ్వేనంటూ ఒకరినోకరు పంచాయతీలు పెట్టుకుంటూ రైతుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్,డిజీల్ ధరలు, భూముల రిజిస్ట్రేషన్ ధరలు, ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు ఒక్కటేంటి చెప్పుకుంటూ పోతే మానవ జీవనంలో ఉన్న ప్రతి ఒక్క వస్తువు ధరలన్నింటిని పెంచుకుంటూ వస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలకు ఏదో చేసినట్లు గొప్పలు చెబుతున్నాయని ఆరోపించారు. కానీ ఎక్కడ కూడా ప్రజలకు చేసిందేమి లేదని, పెంచిన ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమ్మర్శించారు. ప్రజలందరు అర్థం చేసుకోవాలని, ఏ ప్రభుత్వం, ఏ పార్టీ ప్రజలకు మేలు చేస్తుందో గమనించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అందుకే ప్రజలను కాపాడే, ప్రజల గౌరవాన్ని నిలిపే పార్టీని ప్రజలందరు ఆశీర్వదించాలని, ఆమోదించాలని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసీ మండల అధ్యక్షుడు శీలం నర్సిరెడ్డి, ఎర్రుపాలెం సోసైటీ ఉపాధ్యక్షుడు కడియం శ్రీనివాస్ రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పిల్లిబోస్ బాబు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ జాన్ పాషా, తక్కెలపాడు గ్రామశాఖ అధ్యక్షురాలు తాటిమళ్ళ ఉషారాణి, నాయకులు శీలం ప్రతాఫ్ రెడ్డి, ఎస్ కె సమీర్, ఎస్ కె. హుస్సేన్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంట వెంకటేశ్వర్లు, ఇనగాలి సర్పంచ్ ఎరమల వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు తలపరెడ్డి రత్నాలురెడ్డి, ప్రజాప్రతి నిధులు, నాయకులు హాజరైయ్యారు.

## భట్టి చొరవతో సీఎం సహాయనిధి నుండి చెక్కు మంజూరు....



ఎర్రుపాలెం జనవరి 29 ప్రజా పాలన ప్రతినిధి:శనివారం నాడు మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో స్థానిక శాసనసభ్యులు భట్టి విక్రమార్క కృషితో సీఎం సహాయనిధి నుండి చెక్కు మంజూరు. మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, శీలం విజయ లక్ష్మి కి 46500 రూపాయల చెక్కును అందించడం జరిగింది. అనంతరం వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భట్టి చొరవతో సీఎం సహాయనిధి నుంచి మండలంలో చాలా మందికి ఈ చెక్కులు లభించాయని, ఇంకా ఎవరైనా ఉంటే అప్లై చేసుకోవాలి అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తాడిమల్ల ఉషారాణి, శీలం నర్సిరెడ్డి, శీలం ప్రతాపరెడ్డి, కడియం శ్రీను, జానీ బాష, పిల్లి బోస్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యాసంస్థల పునః ప్రారంభం పై హర్షం- నునావత్ రాజు



జగిత్యాల, జనవరి 29 (ప్రజాపాలన ప్రతినిధి): విద్యాసంస్థల తిరిగి పునః ప్రారంభ ఆదేశాలు జారీపై తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విద్యాసంస్థల పునఃప్రారంభ నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు మరియు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మత్తుపదార్థాలు (డ్రగ్స్ ) వాడకం విషయంలో కఠినంగా వ్యవహరించి, ఈ చెడు వ్యసనాన్ని అంతమొందించాలని కోరుతూ ముఖ్యమంత్రి నిర్ణయాన్ని అభినందించారు.

## ఉదారతను చాటిన స్నేహబంధం

### స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కానిస్టేబుళ్లు..



పాలేరు జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి :ఇటీవల మరణించిన స్నేహితుని కుటుంబానికి తమవంతు సహాయాన్ని అందించి ఉదారతను చాటిన సంఘటన నేలకొండపల్లి మండలం చెర్వుమాధారం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. చెర్వుమాధారం గ్రామానికి చెందిన వాకదాని వెంకయ్య డిసెంబర్ 14న అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు. దీనితో వెంకయ్య భార్య, ఒక కూతురు, కుమారుడు పెద్దదిక్కును కోల్పోయారు. 2003 కానిస్టేబుల్ బ్యాచ్ కి చెందిన వెంకయ్య స్నేహితులు 150మంది విషయం తెలుసుకొని శనివారం గ్రామానికి వచ్చి బాధిత కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకుని వారి వంతుగా వెంకయ్య కుటుంబానికి రూ. 1.75లక్షలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే మృతుడి కూతురు పెళ్లికి కావాల్సిన ఆర్థిక సహాయం చేస్తామని అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకయ్యతో కలిసి పని చేసిన కానిస్టేబుళ్లు అంజన్, కిషోర్, గజేందర్,హుస్సేన్,వీరస్వామి, మల్లేష్,రవి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన యువజన కాంగ్రెస్ నాయకుల అరెస్టు



జన్నారం రూరల్, జనవరి29, ప్రజాపాలన :ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ , నిరుద్యోగ భృతి ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి కి బయలుదేరి న మండల యువజన కాంగ్రెస్ నాయకులను మార్గ మధ్యలో స్థానిక పోలీసులు అరెస్టు చేసి నాయకులను పోలీస్ స్టేషన్ కి తరలించారు ఈ సందర్భం గా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోర్లకుంట ప్రభుదాస్, మాట్లాడుతూ యువత ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నిరుద్యోగుల ఆత్మహత్యలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వెంటనే నోటిఫికేషన్ ని విడుదల చేసి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వేంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు వేయ్యాలని డిమాండ్ చేశారు. ముఖ్య మంత్రి హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి ప్రతినెల మూడు ఇవ్వాలని అన్నారు. అరెస్టు లు చేస్తే బయపడేది లేదని కేసీఆర్ ఇచ్చిన హామీలన్ని అమలు చేసే విదంగా ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు బోర్లకుంట ప్రబుధాస్, ఉపాధ్యక్షుడు అంబడిపెల్లి మహేష్, ప్రదాన కార్యదర్శి పాసిఉల్లా, ఎస్ సి సెల్ అధ్యక్షుడు మామిడిపల్లి ఇందయ్య, పార్టీ సీనియర్ నాయకులు దాముక కరుణాకర్, యువజన కాంగ్రెస్ మండల ఇంచార్జి సయ్యద్ ఇమ్రాన్, మంద రాజేష్, అబ్దుల్ ముజ్జు, గొర్రె మహేష్ యాదవ్, దూమల్ల ప్రవీణ్, రాకేష్ గౌడ్, కొల మహిపాల్, రోహిదాస్, రవీందర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ సానుభూతి పరురాలు మృతి

### పార్థివదేహం పై సిపిఎం పార్టీ జెండా కప్పి నివాళులు....



ఎర్రుపాలెం జనవరి 29 ప్రజా పాలన ప్రతినిధి:వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల డిప్యూటీ తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న మందడపు రామారావు నాయనమ్మ సిపిఎం పార్టీ సానుభూతిపరులు మందడ పు సావిత్రమ్మ (85) ఇటీవల కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ తన స్వగృహము నందు మృతి చెందారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన సావిత్రమ్మ మృతి చెందిన సమాచారం తెలిసిన వెంటనే సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య మృతదేహాన్ని సందర్శించి పార్టీ సభ్యులతో కలిసి ఆమె పార్థివ దేహం పై సిపిఎం పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. ఆమెకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, అనుమోలు వెంకటేశ్వరరావు, నారాయణ రెడ్డి, గొల్లపూడి శ్రీహరి నారాయణ, లక్ష్మీ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి దక్కడం సంతోషం వ్యక్తం చేశారు



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 29 ప్రజా పాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు గా నియమితులైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని కలిసి అభినందనలు తెల్పిన టీఆర్ఎస్ మున్సిపల్. ప్రదాన కార్యదర్శి మడుపు వెణుగొపాల్ రావు,ఈ కార్యక్రమం లొ మున్సిపాలిటీ అధ్యక్షులు అల్వాల్ వెంకటరెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి. పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి అపార రాజకియ అనుభవం ఉన్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని జిల్లా అధ్యక్షులు గా నియమించినందుకు ముఖ్యమంత్రి కె.సి.అర్ కి,పార్టి వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.అర్ కి జిల్లా మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి ధన్యవాదాలు లెలిపారు.పార్టి బలోపేతానికి మరింత కృషి చెస్తామని తెలిపారు.

## పెద్ద గోపవరం గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల భూమి పూజ.....



ఎర్రుపాలెం జనవరి 29 ప్రజా పాలన ప్రతినిధి:భారత రాజ్యాంగ నిర్మాత అణగారిన కులాల ఆశాజ్యోతి పేద వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన మరియు రిజర్వేషన్ల అమలు కోసం పార్లమెంటులో కృషి చేసిన మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జివన్ రామ్ విగ్రహాల నిర్మాణం కోసం పెద్ద గోపవరం గ్రామంలో భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇనపనురి శివాజీ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ, ఇనపనురి కోటేశ్వరరావు, కృష్ణ రెడ్డి .గాంధీ నారాయణ రెడ్డి, ఇనప నూరి నాగేశ్వరావు, మందా శివ, ఇంద్ర కుమార్, రవికుమార్, గద్దల భాస్కర్, విసం శ్రీను మరియు గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు...

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి దక్కడం సంతోషకరం: ఇబ్రహీంపట్నం మండల సంయుక్త కార్యదర్శి గుడ్ల జగదీష్ గౌడ్



ఇబ్రహీంపట్నం జనవరి తేది 29 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి దక్కిందని సంతోషాన్ని వ్యక్తం చేసిన గుండ్లజగదీష్ గౌడ్ మాట్లాడుతూ నియోజవర్గానికి అభివృద్ధి పథంలో పాలించిన ఘనత మన ఎమ్మెల్యేదక్కిందని మూడు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా ఇబ్రహీంపట్నం ప్రజలకు అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా ముందు నిలిచారు అంటూ ఇతర పార్టీ నాయకులను టిఆర్ఎస్ పార్టీలో విలీనం చేసే విధానంలో కృషి చేశాడని ఆయన తెలిపారు. ఈరోజు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి దక్కడం ఎంతో సంతోషకరమని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తాడు అని ఆయన అన్నారు ఆయనకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చౌకబారు మాటలు మానుకోవాలి



ఇబ్రహీంపట్నం జనవరి తేది 29 ప్రజాపాలన ప్రతినిది :భువనగిరి పార్లమెంటు సభ్యుడు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి చౌకబారు మాటలు మానుకోవాలని ఎమ్మెల్యే జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు కిషన్ రెడ్డి హితవు పలికారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం దళిత కుటుంబాలలో ఆర్థిక సమానత్వం తీసుకురావడానికి చేపట్టిన దళిత బంధు కార్యక్రమంపై కోమటిరెడ్డి అవాకులు చవాకులు పేల డాన్ని కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు దళిత బందు లాంటి చారిత్రాత్మక కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని ఆయన అన్నారు. 60 సంవత్సరాల పాటు దళితులను కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకున్నా కాంగ్రెస్ పార్టీ నేడు టిఆర్ఎస్ పాలనలో మేలు జరగడాన్ని తట్టుకోలేకపోతున్నాను అని దుయ్యబట్టారు దళిత బంధువుడు లబ్ధిదారుల ఎంపికలు ఎమ్మెల్యేలను భాగస్వా ములను చేయడాన్ని కోమటిరెడ్డి తప్పుబట్టడం ప్రజా ప్రతినిధులను అవమానించడమేనని అన్నారు రు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేలకు సంబంధం లేకుండానే ప్రభుత్వ పథకాలు అమలు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు.ఏడాదికి ఐదు కోట్ల ఎంపీ ల్యాండ్స్ నిధులు ఎంపీలకు ఇస్తే వాటిని వారు దోచుకుతి %శీ%టున్నారా అని నిలదీశారు తప్పుడు ప్రచారాలను తెగబడితే సహించేది లేదని వారు తగు మూల్యం చెల్లించవలసి ఉందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి ఎంపీపి కృపేస్ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్..




పాలేరు జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలంటూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఎమ్మెల్యేపాలేరు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించనున్నారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు యూత్ కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు శనివారం ఉదయం నేలకొండపల్లి పోలీసులు హౌస్ అరెస్ట్ చేసిన నేలకొండపల్లి స్టేషన్కు తరలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఇలా చేయడం సరైంది కాదని ప్రభుత్వం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు అలాగే నిరుద్యోగ యువత నోటిఫికేషన్ రాదనే మనోవేదనతో ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు.

# ప్రాణం తీసిన అమ్మాయి ప్రేమ

### ప్రేమను నిరాకరించిందని యువకుడు ఆత్మహత్య



హొజన్నారం రూరల్, జనవరి29, ప్రజాపాలన.ఇంటర్ లో చిగురించిన ప్రేమ ఓ యువకుడిని బలితీసుకుంది.ప్రేమించిన యువతి తనను నిరాకరించిందని రాంపూర్ గ్రామానికి చెందిన గోలడా కార్తీక్ ( 19)అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన జన్నారం మండలం లోని రాంపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. జన్నారం ఎస్ఐ పి.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం రాంపూర్ గ్రామానికి చెందిన గోలడా కార్తీక్ ఇంటర్మీడి యట్ చదువుతున్నాడు. చదువు కునే సమయంలో మండలానికి చెందిన ఒక యువతి ప్రేమలో పడ్డాడు. చిన్న వయసులోనే అమ్మయి ప్రేమలో పడి బంగారు జీవితం గురించి కలలు కన్నాడు. ఆ ప్రేమ ను తన ప్రియురాలి కి తెలిపాడు. పెళ్లి చేసుకుందామని అడిగాడు. ఆ యువతి యువకుని ప్రేమ ను నిరాకరించడంతోహొ మానసికంగా కలత చెందాడు. తన ప్రేమ ను నిరాకరించిందని తన ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యయ త్నానికి పాల్పడ్డాడు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం రాత్రి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తల్లి సత్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు..

# ముందస్తు అక్రమ అరెస్టులతో మా పోరాటం ఆపలేరు

## కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి



కోరుట్ల,జనవరి 29 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి , జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షులు గుండా మధు పిలుపు మేరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం తలపెట్టిన యూత్ కాంగ్రెస్ శ్రేణులు విషయం తెలుసుకొని కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులను,సీనియర్ కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అక్రమంగా అరెస్ట్ చేసి కోరుట్ల పోలీస్టేషన్ కు తరలించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఊరికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా మొద్దు నిద్రలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని ఆరోపించారు. హామీలన్నీ గాలికొదిలేసి యువతను నిరుద్యోగులను చేసిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3016/- రూపాయలు ఇస్తానన్న తెరాస ప్రభుత్వం ఇప్పటికీ నిరుద్యోగుల ఖాతాల్లో వేయలేదని, రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన నిరుద్యోగుల ఖాతాల్లో నిరుద్యోగ భృతి డిపాజిట్ చేసి, నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోకుండా చర్యలు తీసుకుంటూ, వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గం అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి గారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మొద్దు నిద్రలో ఉన్న అధికార పార్టీ ఎమ్మెల్యేలను నిద్ర లేపేందుకే , ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడికి పిలుపునిచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులను, శ్రేణులను పోలీసులతో అక్రమంగా అరెస్టులు చేయడం ఏంటని యూత్ కాంగ్రెస్ శ్రేణులుమండిపడ్డారు. నిరుద్యోగుల పక్షాన యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎప్పటికిప్పుడు పోరాటం చేస్తామని యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గం అద్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి అన్నారు.అరెస్ట్ అయిన వారిలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజం,కోరుట్ల పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోగ్రాబి, టౌన్ వైస్ ప్రెసిడెంట్ నయీం, మ్యకల నర్సయ్య టౌన్ సెక్రటరీ, ప్రధాన కార్యదర్శి బన్న రాజేష్, జాయింట్ సెక్రటరీ రంజిత్ గుప్తా,టౌన్ మాజీ అధ్యక్షులు అక్బర్, మాజీ ఉప సర్పంచ్ రహీమ్,తుపాకుల భాజాన్న సంగెం గ్రామ శాఖ అద్యక్షులు పర్శా తుకారాం,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు మొయిజ్ అన్వర్ ,కటుకం చంద్రశేకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పన్నాల అంజి రెడ్డి, రిజ్వాన్, సరికెళ్ళ నరేష్, మ్యాదరి లక్ష్మణ్, కాశీ రెడ్డి వెంకట్ రెడ్డి, సుమన్, జాగర్ల మహేష్,తుదిగేని అఖిల్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జి ముహమ్మద్ నసీర్ లు వున్నారు.

## బీరుపూర్ శ్రీ లక్ష్మీనరసింహా స్వామి జాతర టెండర్లు నిర్వహణ



బీరుపూర్, జనవరి 29 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కేంద్రం లో గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి జాతర టెండర్లును దేవస్థానం ఆవరణలో శనివారం రోజున నిర్వహించారు. కొబ్బరికాయ బెల్లం లడ్డు పులిహోర శితలపానియాలు కొబ్బరి ముక్కలు వెకిల్ పార్కింగ్ తలనీలాలు గండదీపం నూనె పట్టేనామలు కోరమీసాలు తదితర టెండర్లకు వేలంపాట నిర్వహించమని ఈవో కాంతారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో దేవస్థానం ఛైర్మన్ నెరేళ్ల సుమన్ గౌడ్ ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటీసీ పాత పద్మరమేష్ వైస్ ఎంపీపీ భలుమురి లక్ష్మణ్ రావు కొలుముల రమణ గుడిసె జితేందర్ యాదవ్ బైరవేని అంజనేయులు రమణరావు కేషవులు ధర్మకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

## ప్రతిపక్ష పార్టీలపై భౌతిక దాడులు చేస్తే సహించేది లేదు



ఇబ్రహీంపట్నం జనవరి 29 ఇది ప్రజా పాలన ప్రతినిధి : ప్రజాస్వామ్యంలో నిరసన, ధర్నా చేసే హక్కు ఉంటుందని తెలిపారు. శనివారంనాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నీళ్లు నిధులు, నియామకాలని తెలంగాణ రాష్టం తెచుకున్నామని తెలిపారు. ప్రభుత్వం 7 ఏండ్లు గడిచిన ఉద్యోగాలురాక నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకుంటే మినా వేషాలు లెక్కిస్తుందని అన్నారు. ప్రభుత్వం చేసిన తప్పిదంతోనే ధర్నాలు, రాస్తారోకోలు చేయడం తో దాడులు చేస్తే ప్రజలు, నిరుద్యోగ యువత తిరుగుబాటు చేయక తప్పదని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా నోటిఫికేషన్లు వేసి నిరుద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో అన్ని పార్టీలను కలుపుకొని పోరాటం చేయడానికి వెనుకడబోమని హెచ్చరించారు.

## పగిడికత్తుల రామకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన.. మండల దళిత సంఘాల నాయకులు



పాలేరు జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి :ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి టౌన్ అధ్యక్షుడు పగిడికత్తుల రామకృష్ణ మాదిగ హటాత్తుగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మండల దళిత సంఘం నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామకృష్ణ ఉన్నతమైన విద్యను అభ్యసించి మహా జననేత మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో చురుకైన కార్యకర్తగా పనిచేసి అనారోగ్యంతో మృతి చెందటం బాధాకరమని,వర్గీకరణ సాధనలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మంద కృష్ణ మాదిగ సైన్యంలో పని చేసిన వ్యక్తి పగిడికత్తుల రామకృష్ణ మాదిగ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బచ్చలకూరి శ్రీనివాసరావు,చెరువు మాదారం మాజీ సర్పంచ్ మేదరమెట్ల రవి,తోళ్ల బుచ్చాలు,బొల్లికొండ వెంకట్ నారాయణ, సూరేపల్లి రవి,పొట్ట పెంజర నాగులు,కోలికపొంగు సీతారాములు, మాదాసు వెంకన్న, పి సైదులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అత్యధిక ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వందే



ఇబ్రహీంపట్నం జనవరి తేది 29 ప్రజాపాలన ప్రతినిధి: శనివారం రోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంల వద్ద యువజన కాంగ్రెస్ నాయకులు ముట్టడించడం చాలా సిగ్గుమాలిన చర్య అని టిఆర్ఎస్ పార్టీ లియువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కొని రాజు, టిఆర్ఎస్వి విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ అన్నారు, ఈ సందర్భంగా వారు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అలజడి సృష్టించడానికి కొంతమంది స్థానికేతర యువజన కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రయత్నించారని, వారిని తిప్పి కొట్టడానికి టిఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించాము తప్ప ఎవరి పై దాడి చేయలేదని సందర్భంగా వారు అన్నారు, వారి రాజకీయ లబ్ది కోసం యువజన కాంగ్రెస్ నాయకులు దాడి చేశామని చెప్పుకోవడం, టిఆర్ఎస్ కార్యకర్తలు రౌడీ అనడం సబబు కాదని, యువజన కాంగ్రెస్ నాయకులని హెచ్చరించారు, యువజన కాంగ్రెస్ నాయకులు టీఆర్ఎస్ పై బురద జల్లడం సరైనది కాదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ గారి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని యువతకు విద్యార్థులకు ఈ సందర్భంగా వారు తెలిపారు,స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కృషి వలన నియోజకవర్గంలో ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ నోటిఫికేషన్లు లో యువతకు అనేక ఉద్యోగ అవకాశాలు వచ్చాయని,తమ ఎం కె ఆర్ పౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతి,యువకులకు అనేక శిక్షణ కార్యక్రమాలు ఇస్తానరు అని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఎమ్మెల్యే శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి జీర్ణించుకోలేక కనీసం కాంగ్రెస్ సభ్యత్వం లేని మల్లరెడ్డి రంగారెడ్డి కొంతమంది స్థానికేతర యువకులను, క్యాంప్ కార్యాలయం పై దాడి చేయడానికి ప్రయత్నించారని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రజాక్షేత్రంలో ప్రజల చేతిలో మూడు సార్లు ఓడిపోయిన మల్ రెడ్డి రంగారెడ్డి మతిభ్రమించి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేసి బురదజల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునే లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. యువజన కాంగ్రెస్ నాయకులు రాజకీయ లబ్దికోసం టిఆర్ఎస్ ప్రభుత్వం పై నిరుద్యోగం పేరిట బురదజల్లే ప్రయత్నం చేయడం సరైనది కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం సమయంలో యువతకు చేసింది ఏమీ లేదని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యోగ నోటిఫికేషన్లు, ఉపాధి కల్పన కార్యక్రమాలు జరిగాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యువత, విద్యార్థి, విభాగం నాయకులు పాతూరు రాజేష్ గౌడ్,మెలరాం విజయ్ కుమార్, మహమ్మద్ కాజు, రాష్ట్ర నాయకులు పి రాజ్ కుమార్,యువజన విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు నిమ్మల ప్రసాద్ గౌడ్, బొట్టు ప్రవీణ్ నాయక్, మడుపు శివసాయి,ముత్యాల వినోద్,దొండ మనీష్ రెడ్డి,కొత్త గణేష్ గౌడ్, చింతకింది వీరేష్ ముదిరాజ్,దొండ శివ రెడ్డి,కార్తీక్,కొంద్రు మహేష్, కర్ణాకర్,ఎర్కుల ప్రసాద్ గౌడ్,శంకర్, పవన్ శ్రవణ్, సాయి,రాఘవేంద్ర గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వినియోగంలో లేని డంపింగ్ యార్డులు




మధిర జనవరి 29 ప్రజా పాలన ప్రతినిధి. మధిర మండలం రూరల్ గ్రామపంచాయతీ పరిధిలో కొన్ని గ్రామ పంచాయతీ పరిధిలో అసంతృప్తిగా ఉన్న డంపింగ్ యాడ్ లో చెత్తాచెదారం విధులు ఏమిటి ఎక్కడి చెత్త అక్కడే ఉంటూ ప్రభుత్వం ప్రభుత్వం నిర్వహించిన డంపింగ్ యార్డ్ వినియోగం లేక ప్రజలలో వినియోగించేలా గా తీసుకురావాలని ప్రజలకు కోరుకుంటూ నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఉన్న చెత్తను డంపింగ్ యార్డు లలో చేర్చి వాటి కంపోస్ట్ ఎరువులను తయారుచేయడానికి ఎంతో ప్రజాధనాన్ని వెచ్చించి డంపింగ్ యార్డ నిర్మాణం చేపట్టింది. మండలంలోని ప్రతి గ్రామానికి డంపింగ్ యార్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయి వాటి నిర్మాణాలు కొన్ని గ్రామాల్లో పూర్తి .మరికొన్ని గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామం శుభ్రం గా ఉంచినప్పుడు ఆయా గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి అంటువ్యాధులు సోకకుండా నివారించబడుతుంది అనే లే ఉద్దేశంతో డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపట్టి ఆయా గ్రామాల్లో తడి చెత్త ,పొడి చెత్త వేరు వేయాలనే ఉద్దేశంతో డంపింగ్ యార్డు ల కోసం ప్రత్యేక నిధులు కేటాయించింది. గ్రామాల్లో నిర్మించిన డంపింగ్ యార్డ్ లో నిర్మాణంలో నాణ్యత లోపాలను సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాలలో డంపింగ్ యార్డుల నిర్మాణం జరిగింది కానీ వాటి వినియోగం లేదని, అధికారులు కలగజేసుకుని ప్రభుత్వం యొక్క లక్ష్యాన్ని చేరువయ్యేలా సూచనలు చేసి డంపింగ్ యార్డులను వినియోగంలోకి తేవాలని ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు కోరుతున్నారు.

## పార్టీ పటిష్టతకు అహర్నిశల కృషి ఫలితం

### కోఆప్షన్ మెంబర్ చింతలబొగుడ రాజమల్లయ్య



వికారాబాద్ బ్యూరో 29 జనవరి ప్రజా పాలన : వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం అభివృద్ధికి చేసిన కృషి ఫలితమే టిఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయి పదవి దక్కిందని వికారాబాద్ మునిసిపల్ కోఆప్షన్ మెంబర్ చింతలబొగుడ రాజమల్లయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ను టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా అధినాయకత్వం నియమించిన సందర్భాన్ని పురస్కరించుకొని పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాసేవలో కొనసాగిస్తున్న అంకితభావాన్ని చురుకుదనాన్ని గమనించిన టిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం జిల్లా బాధ్యతలు అప్పగించిందని వివరించారు. భవిష్యత్తులో జిల్లాస్థాయిలో టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్తను చైతన్యవంతం చేస్తారని ఆకాంక్షించారు. పార్టీ శ్రేయస్సే పరమావధిగా భావించి ముందుకు వెళుతున్నారని గుర్తు చేశారు. సోషల్ మీడియా ద్వారా తన దైనందిన కార్యక్రమాల వివరాలను ఎప్పటికప్పుడు తాజాగా అందిస్తున్న ఏకైక వ్యక్తి ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగడి పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎర్రవల్లి నర్సింలు, వికారాబాద్ టౌన్ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఊరడి మల్లేష్ ముదిరాజ్ లు ఉన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



వికారాబాద్ బ్యూరో 29 జనవరి ప్రజాపాలన : ప్రజాసేవలో అనునిత్యం మమేకమై ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా కృషి చేసిన వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ను టిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం గుర్తించి జిల్లా బాధ్యతలు అప్పగించిందని కరీంపూర్ గ్రామస్తులు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోటపల్లి మండలానికి చెందిన మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్ ఆధ్వర్యంలో కరీంపూర్ గ్రామస్తులు గజమాలతో ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన సమయములో గుర్తింపు లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వికారాబాద్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వికారాబాద్ నియోజక వర్గ పరిధిలో చేసిన సేవలను గుర్తించి జిల్లా స్థాయిలో పార్టీ ఆవశ్యకతను గుర్తించి జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించారని వివరించారు. ఎమ్మెల్యే అడుగుజాడల్లో కరీం పూర్ గ్రామస్తులను తు చ తప్పకుండా నడుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ సుందరీ అనిల్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ సాదత్ గ్రామ సదర్ రషీద్ గ్రామ పెద్దలు అహ్మద్ హుస్సేన్ షేర్ అల్లి అబూ సిద్దిక్ పైజోద్ధిన్ శ్వమిదస్ యూసుఫ్ బందయ్యా కే నర్సింహులు రజాక్ చోటు యూత్ ప్రెసిడెంట్ మైబూ జలాల్ రవి రాములు కయ్యుం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## పైస

మేం పని చేస్తున్నాం, వాళ్ళు పని చేస్తున్నారు... అయినా మేమెందుకు పేదలుగా వున్నాము... వాళ్ళెందుకు సంపన్నులుగా నగదు సంపద కూడబెట్టగలుగుతున్నారు... అని చాలా వేధించేది. అలా ఎందుకు జరుగుతున్నదో అర్థమయ్యేది కాదు. కూలికిపోవాల్సి రావడం అవమానకరంగా వుండేది. వాళ్ళకున్న భూమి మాకెందుకు లేదు. భూమి అందరిది కదా అని బాధ కలిగేది. అలాంటివి అమ్మమ్మతో, తాతతో, అమ్మతో అడుగుతుండే వాడిని. నా అమాయకత్వాన్ని చూసి వాళ్ళు నవ్వుతూ సంపాదించుకుంటే వుంటుంది అని చెప్పే వాళ్ళు. అందరం కష్టం చేస్తున్నప్పుడు వాళ్ళకెందుకు సంపాదన వున్నది మనకెందుకు లేదు అని అడిగే వాడిని. వాళ్ళు ఇంకా తరతరాల విషయాలు చెప్పే వాళ్ళు. తరతరాలుగా మన పూర్వీకులు కూడా పని చేసుకునే బతికారు. అందరూ కష్టపడ్డప్పుడు కొందరే ఎందుకు సంపన్నులయ్యారు? పొదుపు చేసుకోవడం ద్వారా సంపన్నులయ్యారు అని ఒక మాట చెప్పి సముదాయించే వాళ్ళు. దాంతో నాకు పొదుపు ద్వారా సంపాదన కూడబెట్టాలి అని అన్పించింది. కానీ వుంటే గదా పొదుపు చేయడానికి.

నగదుయొక్క శక్తి తెలుసుకున్న క్రమం అది. నగదు ఎన్ని రూపాల్లోనైనా మార్చుకోగలగడం వింతగా వుండేది. నగదువల్ల తక్కువ లాభం వస్తుందని ఉడకేసిన కందగడ్డ అమ్మేవాళ్ళు ఎత్తుకు ఎత్తు ధాన్యం తీసుకునేవాళ్ళు. అమ్మలేనప్పుడు బియ్యం, మక్కలు, పెసలు దోసెడు దోసెడు పోసి కందగడ్డ, బొంబాయి మిఠాయి కొనుక్కునేవాళ్ళం. ఎక్కువ ధాన్యం తీస్తే తెలిసిపోతుంది కనుక కొద్దిగా తీసేవాళ్ళం.

ఆ తర్వాత పొదుపు దృష్టితో టిప్స్‌ను దాచుకున్నాను. అలా జమ చేసిన పైసల్తో రూపాయి పావలా పెట్టి ఒక కోడిపెట్ట కొన్నాను. అది పెరిగి గుడ్లు పెట్టి పిల్లలు చేస్తుందని, వాటిని అమ్ముకుంటే పైసలు వస్తాయని ఎంతో ఆశపడ్డాను. కోడిపెట్ట గుడ్లకొచ్చింది. 12 గుడ్లు పెట్టింది. దాన్ని అమ్మ పొదిగేసింది. 21 రోజుల తర్వాత 11 కోడిపిల్లలు పుట్టాయి. ఒక కోడిగుడ్డు అవిసిపోయింది. కోడిపిల్లలు మెత్తగా పట్టుకోవాలనిపించేది. వాటితో ఆడుకునేవాన్ని. అలా కోడిపిల్లలను పట్టుకుంటే పెరగవు అని అమ్మ వారించేది.

వాటికి నూకలు, జొన్నలు, విత్తులు నేనే చల్లేవాడిని. నేను బడి నుండి వచ్చేసరికి కోడిపల్లలు పరిగెత్తుకొచ్చి నా చుట్టు చేరి కాళ్ళల్లో దూరేవి. అవంటే ఎంతో ప్రేమ. ఆటినే చూస్తూ వుండేవాడిని. వర్షాకాలంలో పోయి చలికాలం వచ్చేటప్పుడు కోళ్ళకు రకరకాల రోగాలు వచ్చేవి. వాటికి మందులు వుండేవి కావు. మా వాడలో చాలామంది ఇళ్లల్లో కోళ్ళు రకరకాల రోగాలతో చనిపోవడం మొదలైంది. నా కోళ్ళను చనిపోకముందే అమ్మేద్దామని అమ్మ అంటే నేను ఒప్పుకోలేదు. అవి ఇంకా పెరిగి పెద్దగవుతాయని ఆశపడ్డాను.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# మధిర నియోజకవర్గ మండల పట్టణ టిఆర్ఎస్ నాయకుల తరపున కేసీఆర్ కి కృతజ్ఞతలు



మధిర జనవరి 29 ప్రజా పాలన ప్రతినిధి :మధిర కు వచ్చి ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీష్ రావు కి, పువ్వాడ అజయ్ కుమార్ కి, ఎంపీ నామ నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కి, కొండబాల కోటేశ్వరరావు కి ధన్యవాదాలుఆసుపత్రి ఏర్పాటు కి కృషి చేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారికి ప్రత్యేక కృతజ్ఞతలునియోజకవర్గ అభివృద్ధి TRS తోనే సాధ్యం..మధిర నియోజకవర్గ అభివృద్ధికి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కృషి మరువలేనిది. విలేకర్ల సమావేశంలో మధిర మండల %ర% టౌన్ TRS నేతలు.మధిర ప్రజల చిరకాల కోరిక అయిన 100 పడకల ఆసుపత్రికి రూ.34 కోట్ల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అలానే ఆసుపత్రి అవసరాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి మంజూరు కోసం అహర్నిశలు కృషి చేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మధిర మండల %ర% టౌన్ TRS నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. అలానే ఆసుపత్రి నిర్మాణానికి మధిర వచ్చి శంకుస్థాపన, భూమిపూజ చేసిన రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీష్ రావు , పువ్వాడ అజయ్ కుమార్ ,ఎంపీ నామ నాగేశ్వరరావు క, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కి, కొండబాల కోటేశ్వరరావు వారు ధన్యవాదాలు తెలిపారు. మధిర నియోజకవర్గ అభివృద్ధి ఒక్క TRS పార్టీతోనే సాధ్యం అవుతుందని. TRS ప్రభుత్వం ఏర్పాటు అయిన దగ్గర నుండి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు.. పల్లెల్లో అంతర్గత రోడ్లను సీసీ రోడ్స్ గా మార్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడం జరుగుతుందని అలానే పంచాయితీల్లో పల్లె ప్రగతి తో ఎన్నో మార్పులు జరిగాయన్నారు.. డంపింగ్ యార్డు, వైకుంఠ దామాలు, పట్టణాల్లో లాగా చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ లు ఏర్పాటు ,పల్లె ప్రకృతి వనాలు ఇలా ఎన్నో మార్పులు గ్రామాల్లో జరిగాయని గుర్తు చేశారు..అలానే ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతుల కోసం అమలు చేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, పుష్కలంగా సాగునీటి ఏర్పాటు, పంట కొనుగోలు, రైతు వేదికలు, రుణమాఫీ లాంటి వాటితో పల్లెల్లో పండుగ వాతావరణం ఉంటుందన్నారు..వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పెన్షన్లు భారీగా పెంచి సకాలంలో వారికి అందించడం జరుగుతోందని పేర్కొన్నారు...ఆడపిల్లల పెళ్ళిళ్ళకు కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం అనారోగ్యంతో చికిత్స పొంది అక్కడ వారికి అయిన ఖర్చులు ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్న వారికి సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందని తెలిపారు... జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు నిరంతరం నియోజకవర్గంలో గ్రామాల్లో పర్యటించి పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని.. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేసే కృషి మరువలేనిదని...కమల్ రాజు గారి నాయకత్వానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజల్లో నుండి మంచి స్పందన లభిస్తోందని అందుకే ఏ ఎన్నికలు జరిగిన ప్రజలు TRS పార్టీని ఆదరిస్తున్నారన్నారు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేయబోతున్నామని వారు స్పష్టంచేశారు.ప్రెస్ మీట్ లో మండల %ర% టౌన్ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యన్నంశెట్టి అప్పారావు, నాయకులు మొండెం వెంకయ్య , వెలగపూడి శివరాం ప్రసాద్, కొఠారి రాఘవరావు, పల్లపోతుల ప్రసాద్, టౌన్ యూత్ అధ్యక్షుడు బాహాటం శ్రీనివాస్ రాజు, గుగులోతు కృష్ణ తదితరులు ఉన్నారు.

# మధిరలో కాంగ్రెస్ పార్టీ ముమ్మర సభ్యత్వ నమోదు



మధిరజనవరి29 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరం చేసిన టౌన్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా ఆధ్వర్యంలో సభ్యత్వంవం నమోదు కార్యక్ర ముమ్మరంగా జరుగుతోందని వారు తెలిపారుమందు. పిసిసి అధ్యక్షుడు లిరేవంత్ రెడ్డిలి మధిర నియోజకవర్గ శాసనసభ్యులు సీఎల్పీ లీడర్ లిమల్లు భట్టి విక్రమార్కలి ఆదేశంతో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిర్యాల వెంకటరమణ గుప్తాలి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. ఈరోజు మధిర పట్టణంలో ప్రతి బూతు ని మధిర మండల సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ లిపెంద్ర అంజయ్య, మిర్యాల వెంకట రమణ రమణ గుప్తాలి తిరిగి సభ్యత్వ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు మరియు సభ్యత్వం నమోదు ముమ్మరం చేశారుఈ సందర్భంగా లిమీరియాల రమణ గుప్తాలిమాట్లాడుతూ.భారత దేశానికి స్వాతంత్రంతెచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం తీసుకోవటం అదృష్టమని ఈసారి సభ్యత్వం డిజిటల్ ఆన్లైన్ రూపేణ కల్పించారని, డివిజన్ లో ఉన్నటువంటి బూతు అధ్యక్షులు బూత్ ఎం రోలర్ గా నియమించాము అని పట్టణంలో అన్ని బూతులు సభ్యత్వ నమోదు చేపట్టాలని సూచించారు సభ్యత్వ నమోదు చేయించుకున్నటు వంటి ప్రతి సభ్యునికి ఇన్సూరెన్స్ చెందేటట్లు గా ఈసారి సభ్యత్వం ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ ఏర్పటు చేసింది కావున ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సభ్యత్వం తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించిన ప్రమాదం జరిగి అంగవైకల్యం చెందిన ప్రమాద భీమా వర్తిస్తుందని ఇందుకుగాను కాంగ్రెస్ పార్టీ తరపున రెండు లక్షల రూపాయలు చెల్లిస్తుందనీ చెప్పారుఈ కార్యక్రమంలో మధిర పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్లి లిబాణవత్ రమణ, జాకీర్ హుస్సేన్, రబ్బాని, కోట నాగరాజు,లి మొదలగు వారు పాల్గొన్నారు

# మధిరలో వంద పడకల ఆసుపత్రి గురించి మాట్లాడకుండా... సత్తుపల్లి లో మాట్లాడటం లో ఆంతర్యమేమిటి :మండల కాంగ్రెస్

మధిరజనవరి 29 ప్రజా పాలన ప్రతినిధిని మధిర మున్సిపాలిటీ మున్సిపాలిటీ పరిధి శనివారం నాడు మండలకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లినారాంసెట్టి శెట్టి కిషోర్లి అధ్యక్షతన పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లిసూరంసెట్టి కిషోర్లి ఈ సందర్భంగామాట్లాడుతూ లిమంత్రి మధిరలో వంద పడకల ఆసుపత్రి గురించి మాట్లాడకుండా సత్తుపల్లిలో మధిర హాస్పిటల్ గురించి మాట్లాడటం లో ఆంతర్యమేమిటి.? మీరు మాట్లాడారా.. లేక మీతో అలా చెప్పమని మాట్లాడించారా..?లి భట్టి విక్రమార్క అసెంబ్లీలో వంద పడకల ఆసుపత్రి గురించి ప్రస్తావించినప్పుడు మీరు ఆ శాఖ మంత్రి గా ఉన్నారా.. అసెంబ్లీలో మాట్లాడినప్పుడు మీరు ఎమ్మెల్యేగా ఉన్నారు మీరు కూడా ఉన్నారు విన్నారు కదా.. ఆ శాఖ మంత్రి లేని మీకు జడ్పీ చైర్మన్ ఎలా అడిగాడు.ఈ హాస్పిటల్ మొదటిగా కేటీఆర్ వచ్చి శంకుస్థాపన చేసినప్పుడు. లిహరీష్ రావు ఆ శాఖ మంత్రి కాదు కమల్ రాజ్ జడ్పీ చైర్మన్ కాదులి అలాగే ఈ హాస్పటల్ కు నిధులు కేటాయించి నప్పుడు మీరు ఆ శాఖ మంత్రి గా లేరు. హాస్పటల్ మంజూరు అయిన తర్వాత మంత్రిగా వచ్చారు. కేటీఆర్ వచ్చి ఒకసారి శంకుస్థాపన చేసి వెళ్లారు రెండో సారి మీరు వచ్చి ఇప్పుడు శంకుస్థాపన చేసి మీ నాయకుల వల్లే వంద పడకల హాస్పిటల్ వచ్చింది అని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ప్రజలు నమ్మరు మీ మాటలు. మినీ స్టేడియం స్థలంలో వంద పడకల ఆస్పత్రిని మీరు ఎలా కడతారు.. భట్టి విక్రమార్క గారు అసెంబ్లీలో ప్రస్తావించి కెసిఆర్ దృష్టికి దీనికి తీసుకువెళ్లి వంద పడకల ఆసుపత్రి మధిరకు కావాలని చెప్పి పట్టుబట్టి మరీ మంజూరు చేయించారు. ఈ 100 పడకల ఆసుపత్రి భట్టి విక్రమార్క వల్లనే మంజూరు అయింది. ప్రజలకు అన్నీ తెలుసు అని అన్నారు. ఈ సమావేశంలో మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవి కుమార్లి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్లి మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావు, బాణావత్ రమణ, జాకీర్ హుస్సేన్, ఆదిమూలం శ్రీనివాసరావు, సురేష్లి మొదలగు వారు పాల్గొన్నారు



# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



మధిర జనవరి 29 ప్రజా పాలన ప్రతినిధిమధిర మున్సిపాలిటీ పరిధి లో శనివారం నాడు కళ్యాణం శ్రీ వెంకటేశ్వర దేవాలయం లో ప్రతి వారం శనివారం అన్నం గోవింద కార్యక్రమం దాతల సహకారంతో ఉ ంటుందనిలిఅన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్ని దానాలలో అన్నదానం గొప్పదని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్ మోహన్ రావు పేర్కొన్నారు ఈ రోజున వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర కీర్తిశేషులు కపిలవాయి లక్ష్మీనరసింహారావు ధనలక్ష్మి వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగ్గా దాతలు మాట్లాడుతూ శనివారం నాడ్ను మధ్యాహ్నం అన్నదానం పేదలకు అన్నదాన బ్యాగ్రౌండ్ వితరణ చేయడం స్వామి దీవెనల్ను ఉంటాయని కార్యక్రమాన్ని అన్న గోవిందం నిర్వాహకులు స్వామి సతీష్ వెచ్చ శీను, తదితరులు దేవాలయ కమిటీ పాల్గొన్నారు

# రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నోటిఫికేషన్ ఇవ్వాలి

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి**





మధిర జనవరి 29 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ<sup></sup> పరిధిలో శనివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ముందస్తు అరె స్టాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిజిల్లా వ్యాప్తం గా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముందస్తు అరెస్టులు మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడుతూమాటి నవీన్ రెడ్డి ముందస్తు అరెస్ట్లినీళ్లు నిధులు నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ పాలనగా అయింది అని ఎన్నికల సమయంలో కెసిఆర్ ఎన్నో హామీలు మాయ మాటలు చెప్పి అధికారం లోకి వచ్చి ఇంతవరకు నోటిఫికేషన్ కూడా లేకుండా నిరుద్యోగులకు 3016రు" నిరుద్యోగ భృతి ఇస్తా అని ఇప్పటికి ఇవ్వలేదు అన్నారు వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న లక్షా 92 వేల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి అని ఆత్మహత్య చేసుకున్న ముత్యాల సాగర్ కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్సగ్రేషియా తో పాటు వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉ ద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు నిరాశతో మరణానికి గురి అవుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకి నోటిఫికేషన్ ఇవ్వకుండా జాప్యం చేస్తుండగా దానికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ల ముట్టడి నవీన్ రెడ్డి కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేశారు.

# హరీష్‌రావు కు టిఆర్ఎస్ ఉద్యమకారుడు గడ్డం భద్రయ్య స్వాగతం



మధిర జనవరి 29 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేయటానికి వచ్చినమంత్రికి కి ఉద్యమకారుడు ఘన స్వాగతం పలికారుతెలంగాణ పార్టీ ఉద్యమ నాయకులు గడ్డం భద్రయ్య ను రాష్ట్ర మంత్రి టీ. హరీశ్ రావు పలకరించి ఆయన ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గడ్డం. భద్రయ్య ఉద్యమం కీలక పాత్ర పోషించారని వారు తెలిపారుఅనంతరం ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అని వర్గాలకు ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని దేశంలోనే మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని మన సంక్షేమ ఫలాలు దేశంలో అన్ని రాష్ట్రాల అమలుచేసేందుకు వారు ప్రయత్నిస్తున్నారని తెలిపారుగడ్డం భద్రయ్య మధిర నియోజకవర్గ %తీం% ఇంచార్జి గా ఉ న్నప్పుడు హరీశ్ రావు తో మంచిసంబంధాలు కలిగి ఉన్నారు.

# ఆర్ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో మోమిన్ కలాన్ లో ఉచిత వైద్యశిబిరం

**ధారూర్ మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజుగుప్తా**



వికారాబాద్ బ్యూరో 29 జనవరి ప్రజాపాలన : ఆర్ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో వికారాబాద్ జిల్లా పరిధిలోని మోమిన్ కలాన్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని ధారూర్ మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజుగుప్తా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోమిన్ కలాన్ గ్రామంలో వారం క్రితం ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన సందర్భాన్ని పురస్కరించుకుని మర్యాదపూర్వకంగా చేవెల్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ని తన స్వగృహంలో కలిశామని వివరించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి బాధిత రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరం వృద్ధులకు ఎంతగానో దోహదపడిందని స్పష్టం చేశారు. కంటి చూపు మందగించిన వారికి పరీక్షలు నిర్వహించి మందులు, కళ్ళ అద్దాలు, ఆపరేషన్ అవసరం ఉన్న వారికి పెద్దాసుపత్రిలో చికిత్స కొరకు సిఫారసు చేయించామని ఉ ద్ఘాటించారు. భవిష్యత్తులో ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నామని చెప్పారు. ఎంపిని కలిసిన వారిలో తాండ్ర ప్రవీణ్ ఉన్నాడు.

# రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు కలెక్టర్ బి.ఎస్.లత



జగిత్యాల, జనవరి, 29 (ప్రజాపాలన ప్రతినిధి): కరీంనగర్ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను మర్యాదపూర్వకంగా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత కలసినారు. అనంతరం మంత్రికి పూల మొక్కను అందచేసినారు.



# బాలయ్య టాక్ షో

## రెండో సీజన్ లో ఫస్ట్ గెస్ట్ ఎవరంటే..?




తెలుగు ఓటీటీ 'ఆహా' రూపొందించిన 'అన్ స్టాపబుల్' టాక్ షో ఏ రేంజ్ లో సక్సెస్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నటసింహం నందమూరి బాలకృష్ణ తొలిసారిగా హోస్టుగా వ్యవహరించిన ఈ షో అత్యధిక వ్యూవర్ షిప్ తో డిజిటల్ స్పేస్ లో దూసుకుపోయింది. రేటింగ్స్ లో స్థానం సంపాందించిన ఈ టాక్ షో మొదటి సీజన్ ముగింపు దశకు చేరుకుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు గెస్టుగా హాజరైన ఫైనాలే ఎపిసోడ్ ఫిబ్రవరి ఫస్ట్ వీక్ లో స్ట్రీమింగ్ కానుంది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి 'అన్ స్టాపబుల్ విత్' సీజన్-2 మీద పడింది. బాలయ్య టాక్ షోకు వచ్చిన అనూహ్య స్పందన చూసి ఇప్పుడు నిర్వాహకులు రెండో సీజన్ ని పెద్ద ఎత్తున ప్లాన్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన గ్రౌండ్ వర్క్ పూర్తయిందని సమాచారం. ఈ నేపథ్యంలో ఈసారి గెస్టులుగా ఎవరెవరు వస్తారనేది ఆసక్తికరంగా మారింది. 'అన్ స్టాపబుల్' మొదటి సీజన్ లో మోహన్ బాబు - మహేష్ బాబు - అల్లు అర్జున్ - నాని - రానా దగ్గుబాటి - విజయ్ దేవరకొండ - రష్మిక మందన్నా సహా పలువురు అగ్ర దర్శకులు నటీనటులు సందడి చేశారు. ఈ క్రమంలో రాబోయే రెండో సీజన్ లో టాలీవుడ్ ప్రముఖులు అతిథిలుగా హాజరు కానున్నారు. బాలయ్య టాక్ షోకు ఫస్ట్ గెస్టుగా మెగాస్టార్ చిరంజీవి వస్తారని తెలుస్తోంది. 'అన్ స్టాపబుల్' క్రియేటివ్ ప్రొడ్యూసర్ బీవీఎస్ రవి ఇప్పటికే ఈ విషయం మీద క్లారిటీ ఇచ్చారు. నిజానికి మొదటి సీజన్ లోనే చిరుతో ఓ ఎపిసోడ్ ప్లాన్ చేయగా.. సినిమా షూటింగ్ లతో బిజీగా ఉండటంతో వీలుపడలేదు. కానీ రాబోయే సీజన్-2 లో బాలకృష్ణతో కలిసి చిరంజీవి సందడి చేయనున్నారు. కరోనా కారణంగా కొన్నాళ్ళు రెగ్యులర్ షూటింగ్స్ జరిగే అవకాశం లేకపోవడంతో.. ఈ సమయాన్ని 'అన్ స్టాపబుల్' కోసం ఉపయోగించుకోవాలని నిర్వాహకులు భావిస్తున్నారట. ఈ నేపథ్యంలో త్వరలోనే బాలయ్య - చిరుల ఎపిసోడ్ షూట్ చేయాలని 'ఆహా' టీమ్ ప్లాన్ చేస్తోందని టాక్ వినిపిస్తోంది. ఒకే వేదిక మీద చిరంజీవి - బాలకృష్ణ ఎదురెదురుగా కూర్చొని మాట్లాడుకోవడం అంటే మెగా - నందమూరి అభిమానులను విజువల్ ఫీస్ట్ అనే చెప్పాలి. దశాబ్దాలుగా బాక్సాఫీస్ వద్ద పోటీ పడే వీరిద్దరి మధ్య అనుబంధం ఎలాంటిదనేది ఈ షో ద్వారా బయటకు వచ్చే అవకాశం ఉంది. ఇకపోతే 'అన్ స్టాపబుల్ 2' షోలో విక్టరీ వెంకటేష్ తో పాటుగా కింగ్ అక్కినేని నాగార్జునను కూడా తీసుకొచ్చే అవకాశం ఉంది. అలానే బాబాయ్ బాలయ్య టాక్ షోకి అబ్బాయ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా వస్తారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదే కనుక జరిగితే బాబాయ్ - అబ్బాయ్ ముచ్చట్లు ఎలా ఉంటాయో చూడాలి.

## బన్నీతో నటించాలి అంటున్న ఈ బాలీవుడ్ సీనియర్ నటుడు.!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన లేటెస్ట్ భారీ బ్లాక్ బస్టర్ హిట్ "పుష్ప". పాన్ ఇండియన్ వైడ్ కూడా సాలిడ్ రెస్పాన్స్ సహా భారీ వసూళ్లు కొల్లగొట్టిన ఈ చిత్రం ఓవరాల్ గా సినిమా పైనే కాకుండా ఈ సినిమా హీరో అల్లు అర్జున్ పెర్ఫామెన్స్ పై కూడా పెద్ద ఎత్తున ప్రశంసలు కురుస్తున్నాయి. ముఖ్యంగా బాలీవుడ్ స్టార్ నటులు చాలా మంది అల్లు అర్జున్ నటనకు ఫిదా అయ్యిపోయారు. ఇక లేటెస్ట్ గా ఈ లిస్ట్ లో అక్కడి సీనియర్ మరియు స్టార్ నటుడు అయినటువంటి అనుపమ్ ఖేర్ రీసెంట్ గా పుష్ప సినిమా చూసి తన సాలిడ్ రెస్పాన్స్ ని వ్యక్త పరచడమే కాకుండా తాను కూడా బన్నీ తో నటించాలని కోరుకుంటున్నానని తన మనసులో మాట తెలిపారు. మరి తాను అనుకున్నది ఎప్పుడు నెరవేరుతుందో చూడాలి. మరి ఇలాంటి సీనియర్ నటుడినే బన్నీ మెప్పించాడు అంటే తన పెర్ఫామెన్స్ ఆయనికి ఎంత నచ్చిందో అర్థం చేసుకోవచ్చు.

## ఉస్తాద్ హీరోతో బోయపాటి మాస్ మసాలా మూవీ..?



'అఖండ' విజయంతో బోయపాటి శ్రీను మళ్లీ రేసులోకి వచ్చారు. కాకపోతే సినిమా వచ్చి దాదాపు రెండు నెలలు అవుతున్నా ఇంతవరకు తదుపరి ప్రాజెక్ట్ పై అధికారిక చేయలేదు. అయితే ఉస్తాద్ హీరో రామ్ పోతినేనితో మాస్ డైరెక్టర్ సినిమా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. నిజానికి గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అర్జున్ తో బోయపాటి శ్రీను ఓ మూవీ చేయాల్సి ఉంది. 'పుష్ప' పార్ట్-1 తర్వాత ఈ ప్రాజెక్ట్ ని షురూ చేయాలని బన్నీ భావించారు. అయితే 'పుష్ప: ది రైజ్' అంచనాలకు మించి విజయం సాధించడంతో స్టార్ హీరో ఇప్పుడు తన ఆలోచన మార్చుకున్నాడు. ముందుకు సుకుమార్ దర్శకత్వంలో 'పుష్ప' రెండవ భాగాన్ని పూర్తి చేసి విడుదల చేయాలని అల్లు అర్జున్ నిర్ణయించుకున్నారు. ఇందులో పుష్పరాజ్ గెటప్ లోనే ఉండాలి కాబట్టి.. ఇది కంప్లీట్ అయ్యే వరకు మరో సినిమా చేసే అవకాశం లేదు. దీంతో బోయపాటి మరో ఏడాది పాటు తన 'సరైనోడు' హీరో డేట్స్ కోసం వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో బోయపాటి శ్రీను ఇప్పుడు రామ్ పోతినేనితో ఓ సినిమా చేయడానికి రెడీ అవుతున్నారని టాక్ నడుస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్లో ఓ ప్రాజెక్ట్ ఉంటుందని వార్తలు వచ్చాయి. అది ఇప్పుడు కార్యరూపం దాల్చబోతోందని అంటున్నారు. ఇదే కనుక నిజమైతే బోయపాటి ఊర మాస్ యాక్షన్ కథకు హీరో రామ్ ఎనర్జీ కలిస్తే సినిమా ఏ రేంజ్ లో ఉంటుందో ఊహించుకోవచ్చు. రామ్ ప్రస్తుతం తమిళ డైరెక్టర్ లింగుసామి దర్శకత్వంలో 'ది వారియర్' అనే తెలుగు తమిళ ద్విభాషా చిత్రం చేస్తున్నారు. ఈ క్రమంలో బోయపాటి వంటి మాస్ దర్శకుడితో జోడీ కట్టడం వల్ల రాపో కంప్లీట్ మాస్ హీరోగా మారే అవకాశం ఉంది. అంతేకాదు తన మార్కెట్ కూడా మరింత విస్తరిస్తుంది. బోయపాటి - రామ్ కాంబోలో తెరకెక్కే సినిమా కూడా బైలింగ్వల్ ప్రాజెక్ట్ అవుతుందని అంటున్నారు. బోయపాటి శ్రీనుతో 'జయ జానకి నాయక' 'అఖండ' సినిమాలు నిర్మించిన మిర్యాల రవీందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తారని టాక్. త్వరలోనే ఈ కొత్త ప్రాజెక్ట్ కు సంబంధించిన అధికారిక ప్రకటన వస్తుందని సినీ అభిమానులు భావిస్తున్నారు.

## పుష్పరాజ్ కు అల్లు అర్హ స్వీట్ వెల్కమ్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైమ్ మామూలుగా లేదు. ఆయన క్రేజ్ ఇప్పుడు వరల్డ్ వైడ్ గా వైరల్ గా మారింది. ఆయన నటించిన పాన్ ఇండియా మూవీ పుష్ప. సుకుమార్ అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కించిన ఈ చిత్రం దక్షిణాదితో పాటు ఉత్తరాదిలోనూ సంచలనాలు సృష్టిస్తోంది. మరీ ప్రధానంగా చెప్పాలంటే దక్షిణాదికి మించి ఉత్తరాదిలోనూ ఈ మూవీ ప్రకంపణలు సృష్టిస్తోంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబడుతూ బాలీవుడ్ చిత్రాలకే సవాళ్లని విసురుతూ ట్రేడ్ పండితుల్ని విస్మయానికి గురిచేస్తోంది. గత ఏడాది డిసెంబర్ 17న విడుదలైన ఈ మూవీ వసూళ్ల పరంగానే కాకుండా సినిమా క్రేజ్ పరంగానూ ఎంటైగర్ గ్లోబ్ హాట్ టాపిక్ గా మారింది. క్రికెటర్లు టాప్ స్టార్లు ఈ మూవీ కి ప్రచార కర్తలుగా మారి పుష్ప సిగ్నేచర్ స్టెప్ లతో హల్ చల్ చేస్తున్నారు. దీంతో పైసా ఖర్చు లేకుండా ఈ మూవీకి వరల్డ్ మొత్తం ప్రచారం లభిస్తోంది. ఈ కారణంగా పుష్ప ఎక్కడా తగ్గడం లేదు. నెల రోజులుగా దాటినా భారతీయ బాక్సాఫీస్ వద్ద అదే జోరుని చూపిస్తూ వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ఇక్కడో షాకింగ్ విషయం ఏంటంటే ఎలాంటి ప్రచారం నిర్వహించని ఉత్తరాది బాక్సాఫీస్ వద్ద పుష్ప ఏకంగా 96.75 కోట్ల మార్కుని దాటడం. ఈ స్థాయిలో అక్కడ పుష్ప వసూళ్లని రాబడుతుంది మేకర్స్ కూడా ఊహించలేదు. ఇలా ఊహించని ఫలితం ఉత్తరాది నుంచి రావడంతో మేకర్స్ తో పాటు డైరెక్టర్ సుకుమార్ హీరో బన్నీ ఆ ఆనందాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. పుష్ప ఫీవరల్ వరల్డ్ వైడ్ గా పీక్స్ కి చేరడం తో సెలబ్రేషన్స్ కోసం దుబాయ్ వెళ్లిన బన్నీ అక్కడి అందాల మధ్య ఎంజాయ్ చేసి తాజాగా హైదరాబాద్ తిరిగి వచ్చారు. దుబాయ్ లో బన్నీ దాదాపు 16 రోజులు గడిపారు. అక్కడి అందాలని ఆస్వాదిస్తూ తనకు చిక్కిన సమయాన్ని ఎంజాయ్ చేశారు. ఇటీవల తను దుబాయ్ లో ఎంజాయ్ చేస్తున్న విషయాన్ని ఓ ఫొటో షేర్ చేసి బన్నీ వెల్లడించిన విషయం తెలిసిందే. 16 రోజుల తర్వాత హైదరాబాద్ కు తిరిగి వచ్చిన




బన్నీకి ఆయన ముద్దుల కూతురు అల్లు అర్హ స్వీట్ వెల్కమ్ చెప్పి సర్ ప్రైజ్ చేసింది. ఆకులు గులాబీ పూల రెక్కలతో వెల్కమ్ నాన్న అని రాసి బన్నీకి ఇంట్లోకి స్వాగతంచెప్పింది. బన్నీ ఈ ఫొటోని సోషల్ మీడియా ఇన్స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఈ ఫొటోకి పదహారు రోజుల తరువాత స్వీటెస్ట్ వెల్కమ్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట సందడి చేస్తోంది. ప్రస్తుతం పుష్ప -2 కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. త్వరలోనే షూటింగ్ ని ప్రారంభించాలని ఏర్పాట్లు చేస్తున్నారు.

## మరో హీరోయిన్.. ప్రభాస్ నిజంగా డార్లింగ్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ తో ఒక్క సినిమాకు వర్క్ చేస్తే పాన్ ఇండియా స్టార్ గా మారిపోవడం ఖాయం. ఇప్పుడు ఆయన ఓ పాన్ ఇండియా సూపర్ స్టార్. ఏ ఇండియన్ స్టార్ కు.. ఏ బాలీవుడ్ పెద్ద హీరోలకు సాధ్యం కాని సినిమాలను ఇప్పుడు ప్రభాస్ చేస్తున్నాడు. ముందు ముందు ఆయన నుండి రాబోతున్న సినిమాల వసూళ్లు మినిమం మూడు నాలుగు వందల కోట్లు ఉండబోతున్నాయి. ఆ స్థాయిలో ఇండియన్ సినిమా స్థాయిని ఉన్నత స్థితికి తీసుకు వెళ్లిన ప్రభాస్ స్వభావం గురించి ఇప్పటి వరకు ఎంతో మంది చెప్పారు.. ప్రతి ఒక్కరు కూడా ఒకే తరహా లో చెప్పుకొచ్చారు. ప్రభాస్ చిన్న పిల్లాడి మనస్థత్వం.. అతడితో ఉంటే మర్యాదలతో మతులు పోగొట్టేస్తాడు.. ప్రతి నిమిషం కూడా చిల్ అంటూ తన చుట్టు ఉన్న వారిని కూడా నవ్విస్తూ ఉంటాడు. ప్రభాస్ డైరెక్టర్ నుండి లైట్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరిని ఒకే తరహా గౌరవంతో పిలుస్తాడు. తాను ఎంత పెద్ద స్టార్ అయినా కూడా ప్రతి ఒక్కరిని గౌరవించడం ఆయన నైజం అంటూ ఆయనతో వర్క్ చేసిన పలువురు చెప్పుకొచ్చారు. ఆయన ఇంటి నుండి తెప్పించిన వంటలను రుచి చూసిన వారు ఖచ్చితంగా ఆహా అనాల్సిందే. తాజాగా ప్రభాస్ కు ఫిదా అయిన వారిలో హీరోయిన్ శృతి హాసన్ కూడా చేరింది. ప్రస్తుతం ప్రభాస్ తో కలిసి సలార్ సినిమా లో శృతి హాసన్ నటిస్తున్న విషయం తెల్సిందే. కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న సలార్ సినిమా చిత్రీకరణ ముగింపు దశకు చేరింది. అన్ని అనుకున్నట్లుగా జరిగి ఉంటే మొన్న సంక్రాంతికి ఈసినిమా విడుదల అయ్యి ఉండేది. కాని కరోనా వరుస వేవ్ లు సినిమా ను ముందుకు సాగనివ్వడం లేదు. ప్రభాస్ తో ఇప్పటికే కీలక సన్నివేశాల చిత్రీకరణ లో పాల్గొన్న శృతి హాసన్ మరో షెడ్యూల్ ను కూడా చేయాల్సి ఉంది. ప్రభాస్ తో శృతి హాసన్ స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పుకొచ్చింది. ముందు ముందు మా ఇద్దరి కాంబో ను సలార్ లో ప్రేక్షకులు చూసి ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారంటూ చెప్పుకొచ్చింది. తాజాగా పుట్టిన రోజు జరుపుకున్న శృతి హాసన్ ఆ సందర్బంగా ఒక మీడియా సంస్థకు బర్త్ డే స్పెషల్ ఇంటర్వ్యూ ఇచ్చింది. ఆ ఇంటర్వ్యూలో పలు విషయాలను శృతి హాసన్ వెల్లడించింది. ప్రభాస్ తో వర్క్ ఎక్స్ పీరియన్స్ గురించి శృతి హాసన్ ప్రత్యేకంగా వ్యాఖ్యలు చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రభాస్ తో వర్క్ చేసే ప్రతి ఒక్క హీరోయిన్ కూడా ఆయనతో మళ్లీ మళ్లీ వర్క్ చేయాలని కోరుకోవడం చాలా కామన్ విషయం. శృతి హాసన్ కూడా ప్రభాస్ తో వర్క్ ను



ఎంజాయ్ చేస్తున్నట్లుగా చెప్పుకొచ్చింది. ప్రభాస్ నిజంగా డార్లింగ్ అంటూ శృతి హాసన్ వ్యాఖ్యలు చేసింది. అతడు చాలా మంచి వ్యక్తి. అతడు తన చుట్టు ఉన్న వారు ఎప్పుడు సంతోషంగా ఉండాలని ప్రయత్నిస్తూ ఉంటాడు. ఆయన ప్రతి ఒక్కరితో కూడా సరదాగా మాట్లాడతాడు. మేము నటించిన ఈ సినిమాను మీకు చూపించేందుకు చాలా ఆసక్తిగా ఉన్నానంటూ శృతి హాసన్ చెప్పుకొచ్చింది. శృతి హాసన్ సలార్ సినిమాలో ఆద్య పాత్రలో కనిపించబోతున్నట్లుగా పుట్టిన రోజు సందర్బంగా చిత్ర యూనిట్ సభ్యులు ఒక పోస్టర్ ను విడుదల చేడం జరిగింది. ప్రభాస్ మరియు శృతి హాసన్ లు మొదటి సారి కలిసి నటిస్తున్న నేపథ్యంలో అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. సినిమా ను ఇదే ఏడాదిలో ద్వి తీయార్థంలో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు. సలార్ సినిమా ను కేజీఎఫ్ కు మించిన భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందిస్తున్నట్లుగా దర్శకుడు ప్రశాంత్ నీల్ చెబుతున్నాడు. రికార్డు బ్రేకింగ్ వసూళ్లను కూడా సలార్ దక్కించుకుంటుందనే నమ్మకం ను వ్యక్తం చేస్తున్నారు. సలార్ సూపర్ హిట్ అయితే శృతి హాసన్ పాన్ ఇండియా రేంజ్ లో మరింతగా పెద్ద సినిమాల ఆఫర్లు దక్కించుకునే అవకాశం ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బాలయ్య తో గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఒక సినిమా ను శృతి హాసన్ చేస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా పై కూడా అంచనాలు భారీగా ఉన్నాయి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989